

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం 2 జూలై 2026 పేజీలు : 8

# సిర్పూర్(టి)లో యథేచ్ఛగా అక్రమ మొరం తవ్వకాలు




మంగళవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన స్థానిక మండల నాయకులు

వెంటనే స్పందించి సంబంధిత శాఖ అధికారులకు చరవాణి పై మాట్లాడి:

క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించిన జిల్లా పాలనాధికారి కె. హరిత:బి



# ప్రత్యేక సమగ్ర సవరణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

# సింగరేణి అధికారుల న్యాయమైన సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతాం

మాజీ మంత్రి హరీష్ రావు

శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి అధికారుల దీక్షకు

హరీష్ రావు సంఘీభావం





# ఐటీఐ ఏటీసీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలే లక్ష్యం

వరంగల్ ప్రాంతీయ ఉప సంచాలకులు (ఆర్‌డీడీ) ఎస్. రాజా

850 మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ పూర్తి

మంచిర్యాలలో ఘనంగా సర్టిఫికెట్ల ప్రదానోత్సవం

ఐటీఐ--ఏటీసీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలే లక్ష్యం అని వరంగల్ ప్రాంతీయ ఉప సంచాలకులు (ఆర్‌డీడీ) ఎస్. రాజా తెలిపారు . ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ ఐటీఐ--అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ), మంచిర్యాలలో స్వల్పకాలిక నైపుణ్య శిక్షణా కోర్సుల సర్టిఫికెట్ల ప్రదానోత్సవం, కొనసాగుతున్న విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంస్థ ఆధ్వర్యంలో రెండు వారాల వ్యవధిలో ఆరు బేసిక్ అడ్వాన్స్‌డ్ స్కిల్ కోర్సులను ఎనిమిది బ్యాచ్‌లలో నిర్వహించి సుమారు 850 మంది విద్యార్థులకు శిక్షణ అందించారు. శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.



# మూడవ రోజుకు చేరిన సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్షలు

## పీఆర్పీ పే అప్‌గ్రేడేషన్ డిమాండ్లను పరిష్కరించాలి

## సంఘీభావం తెలుపుతున్న పలు కార్మిక సంఘాలు

**మంచిర్యాల, 1, జులై (ప్రజాజ్యోతి):** సింగరేణి అధికారుల సంఘం పిలుపు మేరకు అధికారుల రిలే నిరాహార దీక్షలు సింగరేణి వ్యాప్తంగా మూడవ రోజుకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు శ్రీరాంపూర్ ఏరియా అధికారులు బుధవారం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అధికారులు నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకు అధికారుల ఉద్యమం ఉధృతమవుతుండటంతో సింగరేణి వర్గాల్లో ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా అధికారుల సంఘం నాయకులు మాట్లాడుతూ, వెంటనే ప్రభుత్వం, యాజమాన్యం అధికారుల డిమాండ్లపై నిర్ణయం తీసుకుని పీఆర్పీ చెల్లింపులు అమలు చేయాలని, పే అప్‌గ్రేడేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. అధికారుల సమస్యల పరిష్కారంలో మరింత జాప్యం జరిగితే నిరసనలను మరింత ఉధృతం చేయడంతో పాటు అవసరమైతే సమ్మెకు వెళ్లడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ నిరాహార దీక్షలకు పలు కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు సంఘీభావం ప్రకటిస్తూ తమ మద్దతు తెలిపారు . ఈ రిలే నిరాహార దీక్షలో ఐకే1ఏ గని మేనేజర్ ఎ. కోటయ్య, సేఫ్టీ విభాగం అడిషనల్ మేనేజర్ ఓంనాథ్, ఎస్ఈపీ ఓసీపీ-2 సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఓంవారి బాపు, జేకే ఓసీపీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ జె. మల్లేష్, ఆర్కేఎన్టీ సీనియర్ అండర్ మేనేజర్ ఎన్. మహేందర్, ఏడబ్ల్యూఎస్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి. సారయ్య, ఎస్ఈపీ ఓసీపీ సీనియర్ అండర్ మేనేజర్



కె. అనిల్ కుమార్, ఎస్ఈపీ-1 సీనియర్ అండర్ మేనేజర్ ఎం. సతీష్, ఎస్ఈపీ-1 సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కె. అరుంజ్య, జేకే1ఏ సీనియర్ అండర్ మేనేజర్ గాడె వినయ్, ఎస్ఈపీ 3 ఈ 3ఏ సీనియర్ అండర్ మేనేజర్లు బి. సురేష్, బి. నిఖిల్, ఆర్కే-5 సీనియర్ అండర్ మేనేజర్లు బి. నవీన్ కుమార్, బి. సంతోష్, జేకే ఓసీపీ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ టి. రామచారి, ఆర్కే-7 సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి. సంతన్ దీక్షలో పాల్గొన్నారు.

**సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ) లో ......**

అలాగే ఎస్టిటి పిపి (సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ) లో మరోవైపు సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టు (ఎస్టీపీపీ)లో కూడా సింగరేణి అధికారుల నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. డిమాండ్ల సాధన కోసం చేపట్టిన అధికారుల రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. మూడవ రోజు ఎస్టీపీపీలో శ్రీమతి చి. శ్యామల, డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజనీర్ (సివిల్), శ్రీమతి ఎ. ఆశ, డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజనీర్ (సివిల్), టి. మోహన్ సింగ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, ఆర్. మహేశ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎన్. మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు దీక్షల్లో కూర్చొని తమ నిరసనను కొనసాగించారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతి పై విచారణ చేపట్టాలి

**రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డీసీపీ కార్యాలయం ఎదుట చేపట్టిన బిజెపి శ్రేణుల నిరసన**

**మంచిర్యాల,1, జులై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతి పై విచారణ చేపట్టాలని రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డిమాండ్ చేశారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతి పై అలాగే సమస్యల పై ప్రశ్నించిన బీజేపీ కార్పొరేటర్లను సస్పెండ్ చేయడంతో శాంతియుత నిరసన చేసిన బీజేపీ కార్పొరేటర్లు బీజేపీ నాయకులపై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం డీసీపీ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ బీజేపీ నాయకులు పాల్గొని డీసీపీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న అవినీతి మరియు నిధుల దుర్వినియోగంపై వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల కార్పొరేషన్ పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి చెందుతుందని, రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని అన్నారు. మంచిర్యాలలో నిర్మించిన మహాప్రస్థానానికి రూ.4 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులు ఉన్నప్పటికీ ఎమ్మెల్యే మాత్రం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లుగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. అదే విధంగా మంచిర్యాల జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద మంచి



నీటి సరఫరా కోసం, చెరువుల అభివృద్ధి కోసం రూ.320 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. మంచిర్యాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఏమీ లేవని అన్నారు. కార్పొరేషన్‌లో జరుగుతున్న అవినీతిపై తక్షణమే విచారణ చేపట్టాలని, అలాగే బీజేపీ కార్పొరేటర్లు మరియు నాయకులపై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, కార్పొరేటర్లు కస్తూరి నాగరాజు, బోట్ల అనిత, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణమూర్తి, పట్టి వెంకటకృష్ణ, అక్కల రమేష్, వైద్య శ్రీధర్, రాచర్ల సంతోష్, అమిరిశెట్టి రాజ్‌కుమార్, సత్రం రమేష్, గోపతి రాజయ్య, ఆకుల అశోక్ వర్ధన్, పచ్చ స్వప్నరాణి, ఆడే ప్రేమ్‌సింగ్, బేర సత్యనారాయణ, దేగ బాపు, మోతె సుజాత, బైరం లక్ష్మి, స్వరూపరాణి, బొద్దున మల్లేష్, నల్ల రవి, బందెల రవి గౌడ్, బొప్పు కిషన్, బల్లపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పై అవగాహన.



**జన్నారం,జూలై1(ప్రజాజ్యోతి)**జన్నారం మండలంలోని రోటి గూడ,పొనకల్ గ్రామాలలో బుధవారం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ(సర్) పై తహశీల్దార్ బక్కయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా బిఎల్వోలు మీ ఇంటికి వచ్చినప్పుడు మీ వివరాలను ఎన్యుమరేషన్ ఫారం లో నింపి వారికి అందచేయాలని సూచించారు.కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియ పై ఎలాంటి అనుమానాలు వద్దని, దీనికి ప్రజలు, రాజకీయ నాయకులు,స్వచ్ఛంద సంస్థలు, ప్రతి ఒక్కరు బిఎల్ఓ లకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బక్కయ్య, ఆర్ఐ వెంకటేశం పొనగల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, రోటిగూడ సర్పంచ్ జిల్లపెల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## పేదల ఇళ్ల స్థలాలపై ఫారెస్ట్ అధికారుల ఆంక్షలు ఎత్తివేయాలి: భూక్యా జాన్సన్ నాయక్



**జన్నారం,జూలై1(ప్రజాజ్యోతి)**జన్నారం మండలంలోని మురిమడుగు గ్రామానికి చెందిన సుమారు 150 మంది పేద ప్రజలకు ఇళ్ల నిర్మాణాల కోసం కేటాయించిన స్థలాల్లో ఫారెస్ట్ అధికారులు ఆంక్షలు విధిస్తూ, ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక వైఖరికి నిదర్శనమని ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ తీవ్రంగా విమర్శించారు. జన్నారం మండలంలోని మురిమడుగు గ్రామంలో బుధవారం జాన్సన్ నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారికంగా కేటాయించిన ఇళ్ల స్థలాలపై అనవసర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం అత్యంత బాధాకరమన్నారు. సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల ఆశలపై నీళ్లు చల్లే విధంగా ఫారెస్ట్ అధికారుల పేరుతో ఆంక్షలు విధించడం సరికాదని అన్నారు.పేదల సంక్షేమం, సామాజిక న్యాయం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు అదే పేదల హక్కులను కాలరాస్తూ వారి నివాస హక్కును దూరం చేసే చర్యలకు పాల్పడటం దురదృష్ట కరమని పేర్కొన్నారు మురిమడుగు గ్రామానికి చెందిన సుమారు 150 మంది పేద కుటుంబాలకు కేటాయించిన ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, ఫారెస్ట్ అధికారుల ఆంక్షలను ఎత్తివేసి ఎలాంటి ఆటంకాలు లేకుండా ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధిత ప్రజలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి భారతి, మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సులవ జనార్ధన్,ఫజల్ ఖాన్,రాములు నాయక్,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు

# ఐటీఐ ఏటీసీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలే లక్ష్యం

**వరంగల్ ప్రాంతీయ ఉప సంచాలకులు (ఆర్‌డీడీ) ఎస్. రాజా**

**850 మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ పూర్తి**

**మంచిర్యాలలో ఘనంగా సర్టిఫికెట్ల ప్రదానోత్సవం**





**మంచిర్యాల,1, జులై (ప్రజాజ్యోతి):** ఐటీఐ--ఏటీసీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలే లక్ష్యం అని వరంగల్ ప్రాంతీయ ఉప సంచాలకులు (ఆర్‌డీడీ) ఎస్. రాజా తెలిపారు . ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ ఐటీఐ--అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ), మంచిర్యాలలో స్వల్పకాలిక నైపుణ్య శిక్షణా కోర్సుల సర్టిఫికెట్ల ప్రదానోత్సవం, కొనసాగుతున్న విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంస్థ ఆధ్వర్యంలో రెండు వారాల వ్యవధిలో ఆరు బేసిక్ అడ్వాన్స్‌డ్ స్కిల్ కోర్సులను ఎనిమిది బ్యాచ్‌లలో నిర్వహించి సుమారు 850 మంది విద్యార్థులకు శిక్షణ అందించారు. శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ప్రాంతీయ ఉప సంచాలకులు (ఆర్‌డీడీ) ఎస్. రాజా ముఖ్య అతిథిగా హాజరుకాగా, ప్రభుత్వ ఐటీఐ--ఏటీసీ మంచిర్యాల ప్రిన్సిపాల్, కన్వీనర్ పి. వెంకటేశ్వర్లు రావు అధ్యక్షత వహించారు. జిల్లా పరిధిలోని ప్రభుత్వ ఐటీఐల ప్రిన్సిపాళ్లు దేవానంద్ (మందమర్రి), టి. సుజాత (శ్రీరాంపూర్), పి. శ్రీనివాస్ (ఆదిలాబాద్), రొడ్డ శ్రీనివాస్ (ఉట్నూర్), పి. శేఖర్ (రామగుండం) వై. రమేష్ (జన్నారం) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంపాక్ట్ ఫౌండేషన్ ప్రతినిధి రాజన్న యాదవ్ విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలపై ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో ప్రసంగించిన అతిథులు విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలతో పాటు జీవిత నైపుణ్యాలు, నిరంతర అభ్యాసం, పుస్తక పఠనం, క్రమశిక్షణ, అమలు సామర్థ్యం వంటి అంశాలపై విలువైన సూచనలు చేశారు. ఉట్నూర్ ప్రభుత్వ ఐటీఐ--ఏటీసీ ప్రిన్సిపాల్ రొడ్డ శ్రీనివాస్ 80:20 సూత్రాన్ని వివరిస్తూ, నేర్చుకున్న నైపుణ్యాలను ఆచరణలో పెట్టినప్పుడే విజయం సాధ్యమవుతుందని అన్నారు. ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు రావు మాట్లాడుతూ, బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రాంతీయ ఉప సంచాలకులు ఎస్. రాజా సహకారంతో సంస్థలో సీసీ కెమెరాల ఏర్పాటు, విద్యుత్ వైరింగ్ మరమ్మతులు, ప్రాంగణ పరిశుభ్రత, సిబ్బందికి విధుల కేటాయింపు, మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పెండింగ్ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. జూలై--2026లో జరగనున్న ఎఐటిటి పరీక్షలకు విద్యార్థులు సమగ్రంగా సిద్ధమై, అనంతరం నిర్వహించే క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లలో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్య అతిథి ఎస్. రాజా మాట్లాడుతూ, ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రవేశపెట్టిన మల్టీ స్కిల్ లెర్నింగ్ విధానంలోని స్వల్పకాలిక శిక్షణా కోర్సులు నేటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఐటీఐలు, ఏటీసీల ప్రిన్సిపాళ్లు నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల అనుసంధానం, ప్లేస్‌మెంట్లపై అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. ఇంజినీరింగ్ పట్టభద్రుల కంటే ఐటీఐ--ఏటీసీ విద్యార్థులకు బహుళజాతి సంస్థల్లో వేగంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ఉట్నూర్ ప్రభుత్వ ఐటీఐ--ఏటీసీకి చెందిన 99 మంది విద్యార్థులు ప్రముఖ ఎంఎన్‌సీ సంస్థల్లో ఉద్యోగాలు పొందడం ఇందుకు నిదర్శనమని, అలాగే ఇండస్ట్రీ 4.0, ఆటోమేషన్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ రంగాల్లో నైపుణ్యం కలిగిన విద్యార్థులకు భవిష్యత్తులో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కారణంగా కొన్ని వైట్ కాలర్ ఉద్యోగాల స్వరూపం మారుతున్నప్పటికీ, పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యం కలిగిన బ్లూ కాలర్ ఉద్యోగాలకు డిమాండ్ మరింత పెరుగుతుందని, ఆ రంగాల్లో ఐటీఐ--ఏటీసీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. అనంతరం ఎస్. రాజా విద్యార్థులకు శిక్షణా సర్టిఫికెట్లు, కార్యక్రమం విజయవంతం చేసిన అధ్యాపకులు, సిబ్బంది, విశిష్ట ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలు బాల్య వికాస నిలయాలు

**గోల్డెన్ జూబ్లీ లయన్స్ క్లబ్ సేవలు అమోఘం**

**23 వ డివిజన్ కార్పొరేటర్ కర్రు శంకర్ ప్రశంస**




**మంచిర్యాల, 1,జులై (ప్రజాజ్యోతి):**మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో గల సూర్యనగర్ లో గల అంగన్వాడీ పాఠశాలలో గోల్డెన్ జూబ్లీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు పలక, బలపం, పండ్లు పంపిణి, అక్షరాభ్యాసం కార్యక్రమమును నిర్వహించారు. ముఖ్య అతిధిగా 23 వ డివిజన్ కార్పొరేటర్ కర్రు శంకర్ పాల్గొని, నిరుపేదలకు, అవసరార్థులకు లయన్స్ క్లబ్స్ చేస్తున్న సేవలను కొనియాడారు. అంగన్వాడి కేంద్రాలు చిన్నారులకు పోషకాహారం అందిస్తూ, క్రమశిక్షణ, ప్రాథమిక విద్యకు అవసరమయ్యే గుర్తుపట్టడం, రాయడం, చదవడం వంటి నైపుణ్యాలు నేర్పిస్తారని, ప్రభుత్వ వైద్య సిబ్బంది చేత షెడ్యూలు ప్రకారముగా ఆరోగ్య పరీక్షలు చేపిస్తూ బాలింతలకు, మాతా శిశు సంక్షేమం కోసం మద్దతుగా ఉంటారన్నారు. పిల్లల సమగ్ర వికాసం కోసం పనిచేస్తున్న అంగన్వాడి కేంద్రం పిల్లలకు లయన్స్ క్లబ్స్ అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని అన్నారు. అంగన్వాడీ టీచర్ రమా గారు కేంద్రాన్ని చాలా చక్కగా నిర్వహిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ జూబ్లీ లయన్ క్లబ్స్ అధ్యక్షులు లయన్ సద్దనపు నరేష్ చందర్, కార్యదర్శి లయన్ వేణు ఎట్టవేణి, కోశాధికారి లయన్ లతా జెట్టి, 320జి జిల్లా కాబినెట్ సభ్యుడు లయన్ మోదుంపురం వెంకటేశ్వర్, క్లబ్ డైరెక్టర్ లయన్ కర్రె లచ్చన్న, లయన్ కోడం ప్రభాకర్, లయన్ వై శ్రీనివాస రావు, స్థానిక సూర్యనగర్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్.సి.ఐ రమణా మూర్తి



**జన్నారం,జులై1(ప్రజాజ్యోతి)**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ, మంచిర్యాల డిసిపి భాస్కర్, ఏసిపి ప్రకాష్ ఆదేశాల మేరకు బుధవారం రోజున జన్నారం మండలంలోని పొనకల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వరద బాధితుల కాలనీలో లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు.కాలనీ ఉన్న ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి మాట్లాడుతూ డ్రగ్స్ ,గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. గుడుంబా అమ్మిన,కాచిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు మరింత చెరువుగా పోలీసుల సేవలు అందిస్తున్నామని,అందులో భాగంగానే ఎవరైనా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసే పరిస్థితిలో లేనప్పుడు, పోలీసులకు సమాచారం ఇస్తే వారి ఇంటి వద్దకు వచ్చి ఫిర్యాదులు స్వీకరిస్తామని అన్నారు. ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 47 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను సీజ్ చేశామని, అలాగే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వద్ద లీటర్ గుడుంబా స్వాధీనం చేసుకొని ఆయనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట ఎస్సైలు గుర్రం ఉదయ్ కిరణ్, గుండేటి రాజ వర్ధన్, గోపతి సురేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిపాలనలో సమర్థవంతమైన సేవలు అందించాలి

**నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారికి టీఎన్జీవో ఘన సన్మానం**



**మంచిర్యాల, 1, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా పరిపాలనలో సమర్థవంతమైన సేవలు అందించాలని టీఎన్జీవో నాయకులు కోరారు .మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా పరిపాలన అధికారిగా బుధవారం బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రావు దేశ్‌పాండే గారిని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలనలో సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ టీఎన్జీవో నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాంకుమార్, తిరుపతి, కోశాధికారి ఏ. సతీష్ కుమార్, సంయుక్త కార్యదర్శి సునీత ప్రభు, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, సెక్రటరీ అజయ్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మోసిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు యూసుఫ్, మల్లేష్, ప్రజ్ఞ, గంగారం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించి, ఎన్నికల హామీలను అమలు చేయాలి

**హెచ్ఎంఎస్ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్**



**మంచిర్యాల, 1, జూలై (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, వారి సమస్యలను పరిష్కరించాలని హెచ్ఎంఎస్ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలో హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) అనుబంధ హెచ్ఎంఎస్ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం, ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఇంటి స్థలాల కేటాయింపు, ఆటో నగర్‌ల ఏర్పాటు వంటి కీలక హామీలను ప్రకటించిందని గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు ఒక్క హామీ కూడా అమలు కాకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలులో ఉన్న ఉచిత బస్సు పథకం కారణంగా ఆటోలకు గిరాకీ గణనీయంగా తగ్గిపోయిందని, దీంతో ఆటో డ్రైవర్ల ఆదాయం తీవ్రంగా పడిపోయిందని పేర్కొన్నారు. మరోవైపు పెరుగుతున్న ఇంధన ధరలు, వాహనాల నిర్వహణ ఖర్చులు, బ్యాంకు రుణాల భారం కారణంగా ఆటో డ్రైవర్లు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించడంతో పాటు ప్రత్యేక ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఆటో డ్రైవర్లకు ఇంటి స్థలాలు కేటాయించడం, ఆటో నగర్‌ల ఏర్పాటు, గుర్తింపు కార్డుల జారీ, ప్రమాద మరియు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆటో డ్రైవర్ల పిల్లలకు విద్యా సహాయం అందించడంతో పాటు జిల్లాలోని అన్ని ఆటో స్టాండ్లకు అధికారిక గుర్తింపు ఇవ్వాలని, వృద్ధాప్యంలో ఉన్న ఆటో డ్రైవర్లకు పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆటో డ్రైవర్లకు తక్కువ వడ్డీపై రుణాలు అందించడంతో పాటు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్యలకు పాల్పడిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. వేలాది మంది ఆటో డ్రైవర్లు, వారి కుటుంబాలు ఈ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నందున ప్రభుత్వం వారి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా దశలవారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.డి. షఫీ, జిల్లా ప్రధాన కార్యదర్శి తగరం శ్రీనివాస్, బెల్లంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్, జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బందారి శ్రీనివాస్ యాదవ్, బెల్లంపల్లి ఆటో యూనియన్ సీనియర్ నాయకులు ముద్దం రాజేశ్వర్ రెడ్డి, బెల్లంపల్లి మండల ఆటో యూనియన్ అధ్యక్షులు దిలీప్ గౌడ్, భీమిని ఆటో యూనియన్ కార్యదర్శి పనస రవి, భీమిని మండల ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు అర్థం సతీష్, హెచ్ఎంఎస్ ఆటో యూనియన్ నాయకులు పల్లపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ ఏరియాలో ఉత్పత్తి మెరుగుదల

**క్వాలిటీలో సింగరేణిలోనే అగ్రస్థానం**

**ముందస్తు ప్రణాళికలతో వార్షిక లక్ష్య సాధనకు శ్రీరాంపూర్ సిద్ధం**

**శ్రీరాంపూర్ ఏరియా జి.ఎం మునిగంటి శ్రీనివాస్**




**మంచిర్యాల, 1 జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జూన్ నెలలో ఉత్పత్తి, ఉత్పాదకత పరంగా మెరుగైన ఫలితాలు సాధించడంతో పాటు క్వాలిటీ పరంగా 80 శాతం గ్రేడ్ సాటిస్ఫాక్షన్‌తో సింగరేణిలోనే అగ్రస్థానంలో నిలిచినట్లు మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. జి.ఎం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో జి.ఎం శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని భూగర్భ, ఉపరితల గనుల ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. జూన్ నెలలో ఏరియాకు నిర్దేశించిన 4,06,500 టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 3,39,151 టన్నులు సాధించినట్లు తెలిపారు. ఇందులో భూగర్భ గనుల విభాగంలో ఆర్కే--7 గని 102 శాతం, ఎస్ఆర్పీ--3 గని 106 శాతం, ఎస్ఆర్పీ--1 గని 122 శాతం ఉత్పత్తి నమోదు చేయగా, ఆర్కే--5 గని 96 శాతం, ఐకే--1ఏ గని 95 శాతం ఉత్పత్తి సాధించినట్లు పేర్కొన్నారు. మొత్తం భూగర్భ గనులు కలిపి 96 శాతం ఉత్పత్తిని నమోదు చేశాయని తెలిపారు. ప్రైవేట్ కాంట్రాక్టు ఒప్పందాల సమస్యల కారణంగా గత కొంతకాలంగా ఓపెన్‌కాస్ట్ గనుల్లో ఉత్పత్తి వెనుకబడినప్పటికీ, ఎస్ఆర్పీ ఓసీలో రెండో కాంట్రాక్టు ప్రారంభం కావడంతో పరిస్థితి మెరుగుపడినట్లు వివరించారు. జూన్ నెలలో ఓపెన్‌కాస్ట్ గనులకు నిర్దేశించిన 2,90,000 టన్నుల లక్ష్యానికి గాను 2,25,577 టన్నుల ఉత్పత్తి నమోదైనట్లు వివరించారు . ఇందారం ఓసీలో జూన్ 25న కొత్త కాంట్రాక్టర్‌కు ఎంటియూ కేటాయించినందున మరో రెండు నెలల్లో పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని, దీంతో అక్కడ కూడా ఓబీ, బొగ్గు ఉత్పత్తి పెరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఓబీ కాంట్రాక్టు పనులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత ఈ ఏడాది నెలవారీ ఉత్పత్తి, ఉత్పాదకత మరింత పెరుగుతుందని వివరించారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం నిర్దేశించిన 64 లక్షల 30 వేల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని ముందస్తు ప్రణాళికలతో అధిగమించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఓపెన్‌కాస్ట్ గనుల్లో పంపింగ్ వ్యవస్థలను బలోపేతం చేయడంతో పాటు భూగర్భ గనుల్లో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు . శ్రీరాంపూర్ ఏరియాలో మెడికల్ ఇన్‌వాలిడేషన్ పొందిన ఉద్యోగుల వారసులకు 3,856 మందికి డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా 281 మంది ఉద్యోగులకు ఎస్ఎల్పీ చెల్లింపులు, 30 మందికి ఎంఎంసీ చెల్లింపులు పూర్తిచేసినట్లు వెల్లడించారు. ఉద్యోగ విరమణ పొందిన 9,766 మంది ఉద్యోగులకు సీపీఆర్ఎంఎస్ కింద మెడికల్ కార్డులు అందజేసినట్లు వివరించారు .ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీవైపీఎం క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**డా. ప్రవీణ్‌కు డెమొక్రటిక్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఘన సత్కారం**







**మంచిర్యాల, 1,జూలై (ప్రజాజ్యోతి):** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ చౌదరిగూడలోని సురవి హాస్పిటల్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ప్రవీణ్‌ను డెమొక్రటిక్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ ప్రవీణ్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూలై 1న దేశవ్యాప్తంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించడం వెనుక గొప్ప ఉద్దేశ్యం ఉందన్నారు. భారతదేశ ప్రఖ్యాత వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, భారతరత్న డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జననం (1882), మరణం (1962) రెండూ జూలై 1వ తేదీన జరిగిన సందర్భంగా ఆయన విశిష్ట సేవలకు గుర్తింపుగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్యులు తమ జ్ఞానం, నైపుణ్యం, మానవతా దృక్పథంతో ప్రజల ప్రాణాలను కాపాడుతూ సమాజానికి అపూర్వమైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితులు, అంటువ్యాధులు, ప్రకృతి విపత్తులు వంటి క్లిష్ట పరిస్థితుల్లో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందించే వైద్యుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. చికిత్స విజయవంతం కాకపోతే వైద్యులపై దాడులు చేయడం సరైన పద్ధతి కాదని, వారు కూడా సగటు మనుషులేనని గుర్తించాలని అన్నారు. చౌదరిగూడ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ, ఎముకలు, కీళ్ల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు సమర్థవంతమైన చికిత్స అందిస్తున్న డాక్టర్ ప్రవీణ్‌ను జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సత్కరించడం తమ అసోసియేషన్‌కు గర్వకారణమని తెలిపారు. సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్న ప్రతి వైద్యుడికి జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవలు మరెన్నో సంవత్సరాలు ప్రజలకు అందాలని ఆకాంక్షించారు. సత్కారానికి స్పందించిన డాక్టర్ ప్రవీణ్, తనపై చూపిన గౌరవానికి డెమొక్రటిక్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరింత అంకితభావంతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని అ న్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పదాధికారులు బంగారు రాజయ్య, రాజనర్సు, కొట్టే మల్లయ్య, లక్ష్మీనారాయణ, బీరయ్య, ఎం.డి. రఫిక్, ప్రభాకర్, సత్యనారాయణ, మల్లేష్‌తో పాటు సీనియర్ సిటిజన్లు, స్థానిక ప్రముఖులు పాల్గొని డాక్టర్ ప్రవీణ్‌ను అభినందించి జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 1 ,జూలై (ప్రజా జ్యోతి):**ప్రజలతో మమేకమై సేవలు అందించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కలెక్టరేట్ పరిపాలన అధికారిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందుతున్న పిన్న రాజేశ్వర్ దంపతులు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ డి.ఎ.ఓ.గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందుతున్న పుప్పాల హనుమంత రావు దంపతులను డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ఇతర జిల్లా అధికారులతో కలిసి శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ విధులలో నిబద్ధతతో పనిచేస్తూ టైపిస్టు స్థాయి నుండి తహసిల్దార్ వరకు 39 సంవత్సరాల పాటు విశేష సేవలు అందించారని తెలిపారు. అలాగే డి.ఎ.ఓ. పుప్పాల హనుమంతరావు కూడా 39 సంవత్స రాల పాటు నిరంతరాయంగా సేవలు అందించడం అభినందనీ యమని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగి విధుల్లో చేరిన రోజునే పదవీ విరమణ రోజు కూడా నిర్ణయిం చబడుతుందని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ అనేది సహజమైన ప్రక్రియ అని అన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ఆరోగ్యంగా జీవితాన్ని గడపాలని ఆకాంక్షించా రు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగు లు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టిన తిరుపతి



**ఆసిఫాబాద్ జులై 1 ప్రజా జ్యోతి** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రసాయన శాస్త్ర ఉపన్యాసకుడిగా సేవలందిస్తున్న సి.హెచ్. తిరుపతి పదోన్నతి పొంది వాంకిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా నియమితులయ్యారు. సోమవారం డీఐఈఓ రాందాస్ సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు.కళాశాలలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు, మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని తిరుపతి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలలపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా పని చేస్తానన్నారు. ఆయనకు అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు

# మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులకు ఘన సన్మానం

### భారతరత్న డాక్టర్ బి.సి. రాయ్ సేవలను కొనియాడిన తలసేమియా వెల్ఫేర్ సొసైటీ

### తలసేమియా, సికిల్ సెల్ బాధిత పిల్లలు, వారి తల్లిదండ్రుల సమక్షంలో సత్కారం

**మంచిర్యాల, 1 జులై (ప్రజాజ్యోతి):** మానవ సేవయే పరమావధిగా భావిస్తూ అహర్నిశలు రోగుల ప్రాణాలను కాపాడుతున్న వైద్యుల సేవలు వెలకట్టలేనివని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ కొనియాడారు. జాతీయ వైద్యుల దినోత్సవం మరియు ప్రముఖ వైద్యులు, భారతరత్న డాక్టర్ బి.సి. రాయ్ జయంతిని పురస్కరించుకొని బుధవారం మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను ఘనంగా సన్మానించారు. తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, సొసైటీ జిల్లా అధ్యక్షుడు సుంచ శంకర్ వర్మ, జిల్లా నాయకులు సుంకరి అశోక్, బొజ్జ వెంకటయ్య, తిరుపతి సాయిలతో కలిసి మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, తలసేమియా మరియు సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులైన చిన్నారులు, వారి తల్లిదండ్రులు ఒకే వేదికపైకి వచ్చి ఆసుపత్రి వైద్యులను కలుసుకుని వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మరియు బ్లడ్ బ్యాంక్‌లో విశేష సేవలందిస్తున్న వైద్యులకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మానితులలో డాక్టర్ భీష్మ (ఆర్ఎంఓ), డాక్టర్ శ్రీధర్ (ఆర్ఎంఓ), డాక్టర్ అశోక్ (జనరల్ ఫిజీషియన్, హెచ్ఓడీ), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ సీనియర్ వైద్యులు మరియు పీడియాట్రిషియన్, డాక్టర్ ప్రియాంక (ఎమ్‌డీ పాథాలజీ, బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి), డాక్టర్ ప్రేమ్ సాయి (బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి) ఉన్నారు. డాక్టర్ బి.సి. రాయ్ లు పాల్గొన్నారు .ఈ సందర్భంగా కాసర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, అద్భుతమైన వైద్యుడిగా, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రిగా దేశానికి విశిష్ట సేవలందించిన భారతరత్న డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జీవితం నేటి తరం వైద్యులకు ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందించి, తన సంపాదననంతా సమాజ



శ్రేయస్సు కోసమే ధారపోసిన మహనీయుడు డాక్టర్ రాయ్ అని కొనియాడారు. ఆయన పుట్టినరోజునే దేశవ్యాప్తంగా జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకోవడం వైద్య వృత్తికి ఇచ్చే అత్యున్నత గౌరవమని పేర్కొన్నారు.అదే స్ఫూర్తితో నిరంతరం రక్త మార్పిడిపైనే ఆధారపడి ప్రాణాంతక పరిస్థితులతో పోరాడుతున్న తలసేమియా, సికిల్ సెల్ బాధిత చిన్నారులకు మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మరియు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని ఆయన అన్నారు. పిల్లల పట్ల ప్రేమ, మానవత్వంతో స్పందిస్తూ సమయానికి రక్తం అందేలా కృషి చేస్తున్న వైద్యులకు తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవాభావంతో బాధితులకు అండగా నిలవాలని కోరారు. సొసైటీ జిల్లా అధ్యక్షుడు సుంచ శంకర్ వర్మ మాట్లాడుతూ, వైద్యులను దేవుడితో సమానంగా చూస్తారని, అలాంటి వైద్యులను బాధిత పిల్లలు మరియు వారి తల్లిదండ్రుల సమక్షంలో సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఈ సన్మానం తమ బాధ్యతను మరింత పెంచిందని, రోగుల సేవలో నిరంతరం ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తలసేమియా, సికిల్ సెల్ బాధిత పిల్లలు, వారి తల్లిదండ్రులు, ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# సింగరేణి హెడ్ ఆఫీస్ కొత్తగూడెం

# భారీ ఎత్తున కార్మిక సంఘాల జేఎసి ధర్నా

### ధర్నాలో పాల్గొన్న శ్రీరాంపూర్ ఏరియా డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కె వీరభద్రయ్య ముస్కే సమ్మయ్య

**మంచిర్యాల, 1 జులై (ప్రజాజ్యోతి):** సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం, మెడికల్ బోర్డు ఏర్పాటు, 12వ వేజ్ బోర్డు అమలు తదితర డిమాండ్ల సాధన కోసం సింగరేణి హెడ్ ఆఫీస్ కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం ఎదుట బుధవారం సింగరేణి ఐక్య కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు భారీ నిరసన ధర్నాను బుధవారం నిర్వహించారు. ఈ ధర్నాలో ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, హెచ్ఎంఎస్, సిఐటియు సంఘాలకు చెందిన నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నుంచి శ్రీరాంపూర్ ఏరియా నుంచి డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 12వ వేజ్ బోర్డు అమలుకు సంబంధించి కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరించడం తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ వారి హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. కోల్ ఇండియాలో ఎన్నికలు నిర్వహించి 51 శాతం ఓట్లు సాధించిన యూనియన్‌తో మాత్రమే చర్చలు జరిపి 12వ వేజ్ బోర్డు అమలు చేస్తామని చెప్పడం కార్మిక ద్రోహ చర్యగా అభివర్ణించారు. ఏ ఒక్క కార్మిక సంఘానికీ 51 శాతం ఓట్లు సాధించడం సాధ్యంకాదని, అలాంటి నిబంధనల ద్వారా యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే ఇటువంటి విధానాలను తాము తీవ్రంగా




వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా వేజ్ బోర్డు సాధన కోసం జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటైన నేపథ్యంలో సింగరేణిలో కూడా జాతీయ కార్మిక సంఘాల కూటమి ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, హెచ్ఎంఎస్, సిఐటియు సంఘాల నాయకత్వంలో పోరాటాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ పోరాటాలలో బొగ్గు గని కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని, 12వ వేజ్ బోర్డు వెంటనే అమలు చేయాలని, సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసింది. సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# శ్రీరాంపూర్ ఓసీపీలో వే బ్రిడ్జ్ సిబ్బంది సమస్యల పరిష్కరించాలి

**గుర్తింపు సంఘం ఏఐటీయూసీ జీఎం చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య**

**ప్రాజెక్ట్ ఆఫీసర్ సి. హెచ్. వెంకటేశ్వర్లుకు వినతిపత్రం**



**మంచిర్యాల, 1 జులై (ప్రజాజ్యోతి):** శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్‌లో విధులు నిర్వహిస్తున్న వే బ్రిడ్జ్, క్లరికల్ సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ప్రతినిధులు ప్రాజెక్ట్ ఆఫీసర్ సి. హెచ్. వెంకటేశ్వర్లుకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ విషయాన్ని జీఎం చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య తెలిపారు. ఈ సందర్భంగా బద్రి బుచ్చయ్య మాట్లాడుతూ, శ్రీరాంపూర్ ఓసీపీ వే బ్రిడ్జ్‌లో పనిచేస్తున్న క్లర్కులకు పని భారం గణనీయంగా పెరిగిన నేపథ్యంలో వారికి తగిన ఇన్సెంటివ్ సౌకర్యం కల్పించాలని కోరినట్లు తెలిపారు. సుమారు రెండు దశాబ్దాల క్రితం నిర్మించబడిన ప్రస్తుత వే బ్రిడ్జ భద్రతా ప్రమాణాలను పునఃసమీక్షించి, మరింత సురక్షిత ప్రదేశానికి రీలోకేట్ చేయాల్సిన అవసరం ఉందని సూచించినట్లు చెప్పారు. అదే విధంగా కార్యాలయం, సర్వే విభాగ సిబ్బందికి తగిన పార్కింగ్ సౌకర్యాలను విస్తరించడంతో పాటు క్లరికల్ సిబ్బందికి అవసరమైన ఫర్నిచర్‌ను ఏర్పాటు చేయాలని,అలాగే మెన్‌వే, వే బ్రిడ్జలలో విద్యుత్ అంతరాయాల సమయంలో విధులకు ఎటువంటి ఆటంకం కలగకుండా యూపీఎస్ లేదా ఇన్వర్టర్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని యాజమాన్య దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. వే బ్రిడ్జ్ భద్రతా అంశాలపై డీజీఎంఎస్ మార్గదర్శకాలు, మైన్స్ యాక్ట్ నిబంధనలకు అనుగుణంగా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కూడా వినతిపత్రంలో ప్రస్తావించినట్లు తెలిపారు. ఈ సమస్యలపై ప్రాజెక్ట్ ఆఫీసర్ సి. హెచ్. వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి, సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ఫిట్ సెక్రటరీ మోతె లచ్చన్న, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, శ్రీరాంపూర్ ఓసీపీ క్లరికల్ ఇన్‌చార్జ్ రమేష్, సత్యనారాయణ, మహిళా ప్రతినిధి సరోజతో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

# 12వ వేజ్ బోర్డు కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి

**సింగరేణి జేఏసీ ఆధ్వర్యంలో గనులు, విభాగాల్లో ధర్నా**

**వినతి పత్రాల సమర్పణ**

**మంచిర్యాల, 1 జూలై (ప్రజాజ్యోతి):**12వ వేజ్ బోర్డు వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి జాయింట్ యాక్షన్ కమిటీ (ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, హెచ్‌ఎంఎస్) ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో ధర్నా కార్యక్రమాలు నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 11వ వేజ్ బోర్డు కాలపరిమితి ముగిసినప్పటికీ ఇప్పటివరకు 12వ వేజ్ బోర్డు కమిటీని ఏర్పాటు చేయకపోవడం కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం, యాజమాన్యం నాలుగు లేబర్ కోడ్ల అమలుపై దృష్టి పెట్టి, వేజ్ బోర్డు కమిటీ ఏర్పాటు విషయంలో జాప్యం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, యాజమాన్యం స్పందించి వెంటనే 12వ వేజ్ బోర్డు కమిటీని ఏర్పాటు చేయాలని, లేకపోతే భవిష్యత్తులో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ




కార్యక్రమంలో ఏఐటీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.కే. బాజీ సైదా, కొట్టే కిషన్‌రావు, మోత్కూరి కొమురయ్య, రాచర్ల చంద్రమోహన్, నాగభూషణం, బద్రి బుచ్చయ్య, ఫిట్ కార్యదర్శులు దాడి రాజయ్య, మురళి చౌదరి, మోతే లచ్చన్న, మారపల్లి సారయ్య, ఆకుల లక్ష్మణ్, గునిగంటి నర్సింగ్‌రావు, ఐఎన్‌టీయూసీ నాయకులు శీలం చిన్నయ్య, జగన్, శ్రీధర్, గోపాల్‌రెడ్డి, నంబయ్య, అశోక్, సీఐటీయూ నాయకులు సుధాకర్, సందీప్, హెచ్‌ఎంఎస్ నాయకులు శశిధర్, ప్రసాద్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ఎం.ఏ. హైకి పంచాయతీ రాజ్ శాఖకు వన్నె తెచ్చారు

**పంచాయతీ రాజ్ శాఖలో పదవీ విరమణ పొందిన ఎంపీడీవో ఎం.ఏ. హైకి టీఎన్జీవో ఘన సన్మానం**



**మంచిర్యాల, 1, జూలై (ప్రజాజ్యోతి):**పంచాయతీ రాజ్ శాఖకు వన్నె తెచ్చిన ఘనత పదవీ విరమణ పొందిన ఎంపీడీవో ఎం.ఏ. హైకి వక్తలు దక్కుతుందని కొనియాడారు. మంచిర్యాల జిల్లా పంచాయతీ రాజ్ శాఖలో గత 40 సంవత్సరాలుగా సుదీర్ఘకాలం సేవలు అందించి పదవీ విరమణ పొందిన ఎంపీడీవో ఎం.ఏ. హై ని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ఎంపీడీవో ఎం.ఏ. హై ప్రతి ఉద్యోగికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తూ మార్గదర్శిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన సేవల కాలంలో ప్రతి ఉద్యోగి సంతృప్తికరంగా పనిచేసే వాతావరణం ఏర్పడటమే కాకుండా, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో ముందువరుసలో నిలిచారని తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖకు ఎం.ఏ. హై అందించిన సేవలు వెలకట్టలేనివని ఆయన అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, తిరుపతి రాంకుమార్, కోశాధికారి ఏ. సతీష్ కుమార్, సంయుక్త కార్యదర్శి సునీత ప్రభు, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, సెక్రటరీ అజయ్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మోసిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు యూసుఫ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై వుడ్ పాలిష్ తాగి ఆత్మహత్య.



**జన్నారం,జూలై1(ప్రజాజ్యోతి)**మద్యానికి బానిసై జీవితం పై విరక్తితో వుడ్ పాలిష్ తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై గుర్రం ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని గౌడ్స్ కాలనీకి చెందిన దేవరకొండ తిరుపతి (59) వడ్రంగి వృత్తి చేసేవాడు.గత సంవత్సరం నుండి పని మానేసి మద్యానికి బానిసై ఎలాంటి పనులు చేయకుండా తిరుగుతూ ఉండడంతో, తాగుడు మానుకోవాలని కుటుంబ సభ్యులు మందలించారు. తాగిన మత్తులో జీవితంపై విరక్తి చెంది మంగళవారం రోజున మధ్యాహ్న 3 గంటల సమయంలో ఇంటి వద్ద వుడ్ పాలిష్ తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వెంటనే జన్నారం ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుండి లక్షెటిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా మెరుగైన చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చేర్పించగా సాయంత్రం ఐదు గంటలకు మృతి చెందాడు.మృతుడి కుమారుడు దేవరకొండ దీపక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఉదయ్ కిరణ్ తెలిపారు.

# 24వ త్రైపాక్షిక భద్రతా సమీక్షకు శ్రీరాంపూర్ ఏరియా సన్నద్ధం

**అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలి**

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**



**మంచిర్యాల, 1, జూలై (ప్రజాజ్యోతి):** జూలై 9న నిర్వహించనున్న 24వ ఏరియా స్థాయి త్రైపాక్షిక భద్రతా సమీక్షా సమావేశం నేపథ్యంలో శ్రీరాంపూర్ ఏరియాలో సన్నాహక సమీక్షా సమావేశంను బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, త్రైపాక్షిక భద్రతా సమీక్షా సమావేశానికి డీజీఎంఎస్ ఇన్స్పెక్టర్లతో పాటు కార్మిక సంఘాల ప్రతినిధులు హాజరుకానున్నందున, సంబంధిత అధికారులు తమ తమ పరిధిలోని పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా 23వ త్రైపాక్షిక సమావేశంలో ప్రస్తావించిన అంశాలు ఎంత మేరకు పూర్తయ్యాయి, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి అనే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా వైద్య సేవల అంశంపై సమావేశంలో విస్తృతంగా చర్చించే అవకాశం ఉన్నందున, శ్రీరాంపూర్ ఏరియా వైద్య అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని సూచించారు. అన్ని గనుల ఏజెంట్లు, ప్రాజెక్టు అధికారులు తమ తమ గనులకు సంబంధించిన పూర్తి సమాచారంపై అవగాహన పెంచుకుని, సమావేశంలో అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పే విధంగా సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం రఘు కుమార్, ఏరియా ఇంజనీర్ రమణ రావు, డీజీఎం (ఐఈడీ) రాజన్న, ఏఎస్ఓ విజయ్ కుమార్, ఆర్‌కే-7 గ్రూప్ ఇంజనీర్ ఎన్. శ్రీధర్, ఎస్ఆర్పీ గ్రూప్ ఏజెంట్ రవికుమార్, డీవై సీఎంఓ రమేష్ బాబు, డీజీఎం (వర్క్షాప్) కృష్ణారెడ్డి, సీహెచ్పీ ఇన్‌చార్జి చంద్రలింగం, ఆర్‌కే-5 గని మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, ఆర్‌కే-7 మేనేజర్ తిరుపతి, ఆర్‌కే ఎన్‌టీపీ మేనేజర్ కూరపాటి శ్రీనివాస్, ఎస్ఆర్పీ-3 మేనేజర్ వెంకట్ రావు, సేఫ్టీ అధికారులు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సత్యదేవుని హుండీ లెక్కింపు



దండేపల్లి జులై 1(ప్రజాజ్యోతి ):మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సత్య నారాయణ స్వామి దేవస్థానంలో బుధవారం హుండీ కానుకలను లెక్కించారు. గత 97 రోజులకు సంబంధించి భక్తులు సమర్పించిన కానుకల ద్వారా ఆలయానికి రూ. 9,47,055 (తొమ్మిది లక్షల నలభై ఏడు వేల యాభై ఐదు రూపాయలు) ఆదాయం లభించినట్లు దేవస్థానం అధికారులు వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎస్. నవీన్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈఓ) శ్రీ సంకటాల శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది, ఆలయ సూపరిం టెండెంట్ బి. శ్రీనివాస్, వేదపారాయణదారు డి. నారాయణ శర్మ, అర్చకులు జి. సంపత్ స్వామి, వి. రామకృష్ణ స్వామి, దేవస్థాన సిబ్బంది, శ్రీ సత్యనారాయణ స్వామి సేవా సమితి సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల పన్నులతో నిర్మించిన 'మహాప్రస్థానం'పై ట్రస్ట్ పెత్తనం ఎందుకు?

**దహన సంస్కారాలకు రూ.1 మాత్రమే ఫీజు వసూలు చేయాలి**

**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ కార్పొరేటర్ల డిమాండ్**



మంచిర్యాల, 1, జూలై (ప్రజాజ్యోతి): ప్రజల పన్నులు, మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులు, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక పథకాల నిధులతో సుమారు రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించిన మంచి ర్యాల మహాప్రస్థానం నిర్వహణను ట్రస్ట్ ఆధీనంలో కొనసాగించ డం చట్టవిరుద్ధమని బీజేపీ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు బీజేపీ ఫ్లోర్ లీడర్, 57వ డివిజన్ కార్పొరేటర్ గాజుల ముఖేష్ గౌడ్, 12వ డివిజన్ కార్పొరేటర్ కస్తూరి నాగరాజు, 58వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల అనిత సత్యం లు ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే అధ్యక్షతన ఏర్పాటు చేసిన ట్రస్ట్ మహాప్రస్థానం నిర్వహణ బాధ్యతలు చేపట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. వైకుంఠధామం, నీటి సరఫరా, విద్యుత్ వంటి అన్ని వసతులు మున్సిపాలిటీ నిధులతో నిర్వహించబడుతున్నప్పటికీ, ట్రస్ట్ పేరుతో వేల రూపాయల ఫీజులు వసూలు చేయడం ప్రభుత్వ ఆస్తిని వ్యాపార కేంద్రంగా మార్చడమేనని విమర్శించా రు. అంతేకాకుండా మహాప్రస్థానం అధికార పార్టీ నాయకుల సమావేశాలకు వేదికగా మారిందని ఆరోపిస్తూ, దానిని పూర్తిగా మున్సిపల్ కార్పొరేషన్ అధికార పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ప్రముఖులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, ప్రజల పన్నులతో నిర్మించిన మహాప్రస్థానంలో సాధారణ ప్రజలకు కూడా గౌరవప్రదంగా దహన సంస్కారాలు నిర్వహించే అవకాశం కల్పించాలని, అందుకోసం దహన సంస్కారాల ఫీజును కేవలం రూ.1 గా నిర్ణయించాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌ను బీజేపీ కార్పొరేటర్లు కోరారు.

# సింగరేణి ప్రభావిత గ్రామాలలో అంతకు మించి సీఎస్ఆర్ నిధులతో అనేక రకాల

**సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది**

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**

**గ్రామాల దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ**

మంచిర్యాల, 1,జూలై (ప్రజాజ్యోతి): దేశ విద్యుత్ అవసరాల కోసం ప్రకృతి విరుద్ధంగా మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించాల్సి వస్తున్నప్పటికీ, ప్రభావిత గ్రామాల అభివృద్ధి కోసం సింగరేణి సంస్థ అంతకుమించి సీఎస్ఆర్ నిధులతో వివిధ సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని రామారావుపేట, ఇందారం, టేకుమట్ల, కాన్కూర్, గుడిపెల్లి తదితర గ్రామాల్లో కోట్లాది రూపాయలతో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్లాంటేషన్ కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా సింగరేణి కృషి చేస్తోందని అన్నారు. శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని వివిధ గనుల రెమిడియేషన్ ప్లాన్‌లో భాగంగా ప్రభావిత గ్రామాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం ఆర్కే--8 గని రెమిడియే షన్ ప్లాన్‌లో భాగంగా గుడిపెల్లి, కాన్కూర్, రామారావుపేట, ఇందారం గ్రామాలకు చెందిన గుర్తించిన 21 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఏరియా జి.ఎం. కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచుల సమక్షంలో ఆరుగురు లబ్ధిదారులకు జీఎం మునిగంటి శ్రీనివాస్ ట్రై సైకిళ్లను అందజేశారు. మిగిలిన లబ్ధిదారులకు ఆయా గ్రామాల్లోనే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.



సింగరేణి కార్యకలాపాల వల్ల సమీప గ్రామాలపై కొంత ప్రభావం ఉన్నప్పటికీ, దానికి రెట్టింపు స్థాయిలో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతులు కల్పిస్తున్నామని జీఎం మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. గతంలో కనీసం రహదారులు కూడా లేని గ్రామాల్లో ప్రస్తుతం శాశ్వత సిమెంట్ రోడ్ల నిర్మాణం సింగరేణి సహకారంతో సాధ్యమైందన్నారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో ఆర్ఓ ప్లాంట్లు, ఓపెన్ జిమ్‌లు, బోర్‌వెల్లు, సోలార్ లైట్లు, ఫంక్షన్ హాళ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు మరికొన్ని అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందించడం ఆనందంగా ఉందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి బాజీ సైదా, ఇందారం సర్పంచ్ ఫయాజ్, కాన్కూర్ సర్పంచ్ వెంకటేష్, గుడిపెల్లి సర్పంచ్ వెంకటేష్, రామారావుపేట సర్పంచ్ రాజశేఖర్, డీజీఎం (ఫారెస్ట్) హరినారాయణ, ఎన్విరాన్ మెంట్ అధికారి హనుమాన్ గౌడ్, ఎస్టేట్స్ మేనేజర్ వరలక్ష్మి, పిట్ సెక్రటరీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్(టి)లో యథేచ్ఛగా అక్రమ మొరం తవ్వకాలు

**మంగళవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన స్థానిక మండల నాయకులు**

**వెంటనే స్పందించి సంబంధిత శాఖ అధికారులకు చరవాణి పై మాట్లాడి:**

**క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించిన జిల్లా పాలనాధికారి కె. హరిత:బి**

**జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులు, మొరం తవ్వకాల స్థలాన్ని**

**సందర్శించి కొలతలతో సహా సమగ్రంగా పరిశీలించి:పరిమితికి మించి తవ్వినట్లు గుర్తించిన అధికారులు:**

జూలై 01, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ కె. హరిత ఆకస్మిక పర్యటనలో భాగంగా అక్రమ మొరం తవ్వకా లపై ఫిర్యాదు చేసిన స్థానిక నాయకులు వెంటనే స్పందించిన జిల్లా పాలనాధికారి హరిత సంబంధిత శాఖ అధికారుల చరవాణి పై మాట్లాడి క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవా లని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కె.హరిత ఆదేశాల మేరకు వెంటనే అప్రమత్త మై రంగంలో దిగిన మైనింగ్,రెవెన్యూ శాఖ అధికారులు.సిర్పూర్(టి) మండలం రుద్రారం పెద్ద బండ గ్రామల సమీపంలో అక్రమ మొరం తవ్వకాల స్థలాన్ని సందర్శించి అక్కడ సాగిన తవ్వకాల ను కొల్లతలతో సహా సమగ్రంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో నివ్వెర పోయే నిజాలు వెలుగు చూసాయి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇచ్చిన అనుమతి పరిమితి కంటే చాలా ఎక్కువ మొత్తంలో మొరం మట్టిని 58 గుంటల భూమిని తవ్వినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. నిబంధనలు ఉల్లంఘించి అక్రమ తవ్వకాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టరీత్యా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ హరితను సిర్పూర్ (టి) మండల మాజీ సర్పంచ్ ఖిజార్ హుసేన్, దుర్గం విక్రమ్, పిప్రే ప్రభాకర్, బొమ్మన శ్రీనివాస్, తిరుపతి,సెండే లాలాజీ దేవాజీ నాన్న సాయి.మండలంలో నిబంధనలకు



విరుద్ధంగా సాగుతున్న అక్రమ మట్టి, మొరం, ఇసుక తవ్వకా లపై కలెక్టర్ విన్నవించారు. అనుమతుల పేరుతో కొందరు వ్యాపారులు లీజు పరిమితిని దాటి భూములను తవ్వేస్తున్నా రని, దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడటమే కాకుండా పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని కలెక్టర్ దృష్టికితీసుకెళ్లారు.

## కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు



**మంచిర్యాలరూరల్ జులై01(ప్రజాజ్యోతి)**మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారిగా దేశ్‌పాండే శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. కలెక్టరేట్ పరిపాలన అధికారిగా విధులు నిర్వహించిన పిన్న రాజేశ్వర్ పదవీ విరమణ పొందడంతో ఆయన స్థానంలో దేశ్‌పాండే శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా పరిపాలనకు సంబంధించిన అంశాలపై కలెక్టర్‌తో సంక్షిప్తంగా చర్చించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని దేశ్‌పాండే శ్రీనివాసరావు తెలిపారు.

## మంచిర్యాలలో మాజీ మంత్రి హరీష్ రావుకు ఘన స్వాగతం





**మంచిర్యాల, 1, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా పర్యటన సందర్భంగా మంచిర్యాలలో మాజీ మంత్రి హరీష్ రావుకు మంచిర్యాల జిల్లా కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు .మంచిర్యాల జిల్లా కేంద్రంలో బుధవారం మాజీ మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నివాసానికి విచ్చేసిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయంగా స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మరియు ప్రజా సమస్యలపై నాయకులు పరస్పరం చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేశారు.

# వైద్యులు వివిధ రంగాల్లో సమాజానికి అందిస్తున్న విశిష్ట సేవలు గొప్పవి

### అంకితభావంతో విలువైన కృషిని అందిస్తున్నారు

### లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల్ గోల్డెన్ జూబ్లీ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం




**మంచిర్యాల, 1, జూలై (ప్రజాజ్యోతి):** జాతీయ వైద్యుల దినోత్సవం, చార్టర్డ్ అకౌంటెంట్స్ డే మరియు తపాలా ఉద్యోగుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల్ గోల్డెన్ జూబ్లీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మాన కార్యక్రమంను నిర్వహించారు. డా. నరేష్ డెంటల్ అండ్ ఇంప్లాంట్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సమాజానికి వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, వైద్యులు, చార్టర్డ్ అకౌంటెంట్లు తపాలా శాఖ ఉద్యోగులు తమ తమ రంగాల్లో సమాజ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా వైద్యులు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో అంకితభావంతో సేవలందిస్తూ అమూల్య మైన బాధ్యతను నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. వారి సేవలు సమాజానికి ఎంతో గొప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. స్వరూప్ (గైనకాలజిస్ట్), డా. సురేష్ కుమార్ (న్యూరాలజిస్ట్), డా. చెన్న రాకేష్ (నెఫ్రాలజిస్ట్), డా. చెన్న స్రుజన (పాథాలజిస్ట్), డా. రాజేష్ బొడ్డుల (పీడియాట్రిషన్), డా. సుగుణాకర్ రెడ్డి, కె. ప్రణీత్ (చార్టర్డ్ అకౌంటెంట్), శ్రీమతి శైలజ (తపాలా శాఖ)లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల్ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులు లయన్ డా. నరేష్ సద్దనపు, కార్యదర్శి లయన్ ఈ. వేణు, కోశాధికారి లయన్ లతా జెట్టి, లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 + సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. ఉడారి చంద్ర మోహన్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే రీజియన్ చైర్‌పర్సన్ లయన్ చక్రధర్ రావు, క్లబ్ ఎక్స్‌టెన్షన్ చైర్‌పర్సన్ మరియు రీజియన్ కోఆర్డినేటర్ డా. సుగుణాకర్ రెడ్డి, జిల్లా కాబినెట్ సభ్యులు లయన్ మోదుంపురం వెంకటేశ్వర్, మాజీ అధ్యక్షులు లయన్ డా. కె. కిరణ్ కుమార్, లయన్ కర్రె లచ్చన్న, లయన్ డా. కె. రాకేష్ రెడ్డి, లయన్ డా. చిందం అభిషేక్, లయన్ డా. రేణికుంట రాజేష్, లయన్ రాజమౌళి, లయన్ వై. శ్రీనివాసరావు, లయన్ కె. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సమాజ సేవలో భాగంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న వారిని గుర్తించి గౌర వించడం అభినందనీయమని అతిథులు పేర్కొన్నారు. సన్మానం పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం వందన సమర్పణతో ముగిసింది.

# పదోన్నతి ఇవ్వకుండా ఓవర్‌మ్యాన్ విధులు చేయించడం అన్యాయం






### జేఎంఈటీ 2016, 2017 బ్యాచ్ సీనియర్ మైనింగ్ సర్దార్ల ఆవేదన

**మంచిర్యాల, 1, జూలై (ప్రజాజ్యోతి):** పదోన్నతి ఇవ్వకుండా ఓవర్‌మ్యాన్ విధులు చేయించడం అన్యాయమనని సింగరేణిలో జేఎంఈటీ 2016, 2017 బ్యాచ్ సీనియర్ మైనింగ్ సర్దార్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు . సింగరేణి సంస్థలో పనిచేస్తున్న జేఎంఈటీ 2016, 2017 బ్యాచ్‌కు చెందిన సీనియర్ మైనింగ్ సర్దార్లు (ఓఎంహెచ్) తమ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతి సమస్యను పరిష్కరించాలని శ్రీరాంపూర్ ఏరియాలో బుధవారం సింగరేణి యాజమాన్యానికి అనగా ఏరియా జి.ఎం . శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. కేడర్ నిబంధనల ప్రకారం సీనియర్ మైనింగ్ సర్దార్‌గా మూడు సంవత్సరాల సేవ పూర్తి చేసిన అనంతరం ఓవర్‌మ్యాన్ గ్రేడ్–బీ పదోన్నతికి అర్హులైనప్పటికీ, ఖాళీలు లేవనే కారణంతో ఇప్పటి వరకు పదోన్నతులు కల్పించలేదని వారు తెలిపారు . అయితే పదోన్నతి ఇవ్వకుండా భూగర్భ, ఓపెన్‌కాస్ట్ గనుల్లో ఓవర్‌మ్యాన్‌కు సంబంధించిన పూర్తి బాధ్యతలు, విధులను సీనియర్ మైనింగ్ సర్దార్లతో నిర్వహింపజేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి ఓవర్‌మ్యాన్ విధులు నిర్వహిస్తున్నప్పటికీ, ఆ పోస్టుల అవసరాన్ని గుర్తించి ఖాళీలను భర్తీ చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో 2026 జూలై 1 నుంచి తమ హోదాకు సంబంధించిన సీనియర్ మైనింగ్ సర్దార్ విధులు మాత్రమే నిర్వహిస్తామని, అధికారికంగా ఓవర్‌మ్యాన్ గ్రేడ్–బీగా పదోన్నతి కల్పించే వరకు ఓవర్‌మ్యాన్ విధులు నిర్వహించలేమని స్పష్టం చేశారు. అలాగే సీనియర్ మైనింగ్ సర్దార్లకు అప్పగించిన ఓవర్‌మ్యాన్ అధికారాలను (ఆథరైజేషన్స్) రద్దు చేసి, వారి హోదాకు మించిన బాధ్యతలు అప్పగించకుండా చూడాలని కోరారు. అర్హులైన ఉద్యోగులకు వెంటనే పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను యాజమాన్యం సానుకూలంగా పరిష్కరించి, అర్హులైన ఉద్యోగులకు తక్షణమే పదోన్నతులు కల్పించాలని సీనియర్ మైనింగ్ సర్దార్లు డిమాండ్ చేశారు.

## గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం..

**-జన్నారం అటవీ డివిజనల్ అధికారి రామ్మోహన్..**



**దండేపల్లి, జులై 1(ప్రజాజ్యోతి )**నిరుపేద పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న "గుమ్మడి రాజలింగు ఫౌండేషన్" సేవలు ప్రశంసనీయమని జన్నారం అటవీ డివిజన్ అధికారి (ఎఫ్డివో ) రామ్మోహన్ అన్నారు. దండేపల్లి మండలంలోని తాళ్లపేట జడ్పి ఉన్నత పాఠశాలలో జడ్పీ ఉన్నత పాఠశాలలో "గుమ్మడి రాజలింగు ఫౌండేషన్" ఆధ్వర్యంలో విద్యా, క్రీడా సామాగ్రి బుధవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా, విద్యా సామగ్రి అందజేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పాటు అందించడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని చదువుల్లో, క్రీడల్లో రాణించాలన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గుండేటి రాజవర్ధన్, డీఆర్వో మమత,స్థానిక హెచ్ఎం బోయినీ శ్రీనివాస్, తాళ్లపేట మాజీ ఎంపీటీసీ కంది హేమలత - సతీష్ కుమార్, గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ గుమ్మడి కిరణ్ కుమార్, ఎఫ్బివో రహిమొద్దీన్, శివ గణేష్ యూత్ అధ్యక్షులు దుర్గం రవి, ఉపాధ్యాయులు ఉన్నారు...

## కిష్టాపూర్ హైస్కూల్లో "దిక్సూచి" ఆధ్వర్యంలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



**జన్నారం,జూలై1(ప్రజాజ్యోతి)**జన్నారం మండలంలోని కిష్టాపూర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో బుధవారం రోజున దిక్సూచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాని కి అమెరికా నుండి విచ్చేసిన ఎన్నారైలు దిక్సూచి ఫౌండేషన్ సభ్యులు గాజుల లాస్య, హంసిని, తిరుమల శెట్టి లు పాఠశాలకు ఉచితంగా ఐదు కంప్యూటర్లు అందజేసి అమెరికా నుండి జరిగే ఆన్లైన్ కంప్యూటర్ తర్వాత ప్రారంభించారు. ఈ సందర్భంగా దిక్సూచి ఫౌండేషన్ డైరెక్టర్లు లాస్య, హంసిని మాట్లాడుతూ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించాలని లక్ష్యంతో, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామ్స్ నేర్పేందుకు కంప్యూటర్లు అందజేయడం జరిగిందని, అంతేకాకుండా భవిష్యత్తులో కూడా ప్రభుత్వ పాఠశాలలో అమెరికా నుండి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆన్లైన్ క్లాసులు అందించేందుకు దిక్సూచి ఫౌండేషన్ కట్టుబడి ఉందని తెలిపారు.గ్రామ సర్పంచ్ శ్రీ వాసాల నరేష్,ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న, పాఠశాల ఛైర్పర్సన్ మంగ,జాడి మురళి, దాముక కమలాకర్, గోవర్ధన్ చారి,కొట్టె రాజన్న,ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ సుధాకర్ నాయక్,దిక్సూచి ఫౌండేషన్ సభ్యులు బండారి మారుతి నరసింహులు జక్కు రమేష్ , అంకం మహేష్ , గాజుల దేవేందర్ మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ చొరవతో సందీప్ నగర్‌లో కమిషనర్ పర్యటన

**కల్వర్ట్, తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు**



**ఆసిఫాబాద్ జులై 1 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ పట్టణం లోని సందీప్ నగర్ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న కల్వర్ట్, తాగునీటి సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ ముందుకు వచ్చారు. 11వ వార్డు కౌన్సిలర్ రాపర్తి కార్తీక్ చొరవతో సోమ వారం కమిషనర్ కాలనీని సందర్శించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.కాలనీవాసుల వినతి మేరకు కౌన్సిలర్ కార్తీక్ కమిషనర్‌ను కలిసి సమస్యలను వివరించారు. స్పందించిన కమి షనర్ డీఈ, శానిటరీ ఇన్‌స్పెక్టర్, 1వ వార్డు కౌన్సిలర్ వినోద్ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కల్వర్ట్ నిర్మాణం, తాగునీటి సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుని వీలైనంత త్వరగా పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కౌన్సిలర్ కార్తీక్‌ను, సానుకూలంగా స్పందించిన కమిషనర్, అధికారులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టర్స్ డే సందర్భంగా అజయ్ కుమార్‌కు సన్మానం



**ఆసిఫాబాద్ జులై 1 ప్రజా జ్యోతి** తెలంగాణ: జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొమరం భీం జిల్లా ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డా. అజయ్ కుమార్‌ను బుధవారం ఘనంగా సన్మానించారు. వాంకిడి సర్పంచ్ చునర్ కార్ సతీష్, మాజీ సర్పంచ్ తుకారం, బీఆర్ఎస్ నాయకులు రాకేష్, ఆశుతోష్, శ్రీను ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ అజయ్ కుమార్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. సన్మానం అందుకున్న అజయ్ కుమార్ మాట్లాడుతూ.. వైద్య వృత్తిని సేవగా భావించి పని చేస్తున్నానని, అందరి సహకారంతో మరింత మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు.

# సింగరేణి అధికారుల న్యాయమైన సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతాం

**మాజీ మంత్రి హరీష్ రావు**

**శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి అధికారుల దీక్షకు హరీష్ రావు సంఘీభావం**

**మంచిర్యాల, 1, జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి అధికారుల న్యాయమైన సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతాం అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , మాజీ మంత్రి టి .హరీష్ రావు హామీ ఇచ్చారు . మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి అధికారుల దీక్ష శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించారు .సీఎంఓఏఐ పిలుపు మేరకు సింగరేణి వ్యాప్తంగా గత మూడు రోజులుగా కొనసాగుతున్న అధికారుల రిలే నిరాహార దీక్షలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి .హరీష్ రావు సంఘీభావం తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలో మూడవ రోజు కొనసాగుతున్న అధికారుల రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించి దీక్షలో పాల్గొంటున్న అధికారులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితులు ఏర్పడలేదని అన్నారు. సింగరేణి అధికారులు ఇన్ని రోజులుగా శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ఉప ముఖ్యమంత్రి స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. సింగరేణిని నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. అధికారులు, ఉద్యోగులు అందరూ ఐక్యంగా ఉండి సంస్థను కాపాడాలని పిలుపునిచ్చారు. సింగరేణి అధికారుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి వాటి పరిష్కారం కోసం పోరాడుతామని హామీ ఇచ్చారు. అధికారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, యాజమాన్యం సానుకూలంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట చెన్నూర్ మాజీ ఎం ఎల్ ఎ .బాల్క సుమన్ , మాజీ మంత్రి టి.బి.జి.కే ఎస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ ఏరియా



టి.బి.జి.కే ఎస్ నాయకులు కూడా పాల్గొన్నారు . తమ న్యాయమైన డిమాండ్ల సాధనలో భాగంగా సింగరేణి అధికారుల నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని నాయకులు తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలో బుధవారం మూడవ రోజు నిర్వహించిన రిలే నిరాహార దీక్షల్లో కోటయ్య (మేనేజర్ ఐకే--ఐఏ), అమర్‌నాథ్ (మేనేజర్ ఆర్ అండ్ డీ), సంతన్ (సీనియర్ పీఓ), ఓంకారి బాబు (సీనియర్ పీఓ), మల్లేష్ (డీవై ఎస్ఈ), అరుణ్ (సీనియర్ పీఓ), రామాచారి (సీనియర్ పీఓ) తదితరులు పాల్గొన్నారు. సీఎంఓఏఐ సింగరేణి బ్రాంచ్ పిలుపు మేరకు సింగరేణి వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. పే అప్గ్రేడేషన్, పీఆర్పీ చెల్లింపులు సహా ఇతర డిమాండ్లపై యాజమాన్యం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు తమ నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. జూలై 13 వరకు కొనసాగనున్న రిలే నిరాహార దీక్షల్లో పెద్ద సంఖ్యలో అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని, ప్రతిరోజు ఏరియా అధికారులు దీక్షా శిబిరాలకు వచ్చి సంఘీభావం తెలపాలని నాయకులు కోరారు.

# ఏఐ వచ్చినా.. వైద్యుడి నిర్ణయమే కీలకం.

**డాక్టర్స్ డే వేడుకల్లో మందమర్రి జీఎం ఎన్. రాధాకృష్ణ**

**కార్మికుల ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టాలని వైద్యులకు సూచన.**

**మందమర్రి, జూలై 1 (ప్రజాజ్యోతి):** వైద్య రంగంలో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం పెరుగుతున్నా, రోగి చికిత్సలో తుది నిర్ణయం వైద్యుడిదేనని సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా బుధవారం స్థానిక కేకే-1 డిస్పెన్సరీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆధునిక సాంకేతికతతో వైద్య రంగంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయని, గతంలో చికిత్స కష్టంగా ఉన్న పలు వ్యాధులకు ఇప్పుడు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని ఆయన చెప్పారు. ఏఐ వైద్యులకు సమాచారాన్ని విశ్లేషించి సహకరించగలదే తప్ప, రోగి పరిస్థితిని అంచనా వేసి చికిత్సపై నిర్ణయం తీసుకునేది వైద్యుడేనని స్పష్టం చేశారు. అందుకే డాక్టర్లపై ప్రజల్లో ఉన్న విశ్వాసం ఇప్పటికీ అలాగే కొనసాగుతోందన్నారు.సింగరేణి సంస్థలో కార్మికుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని జీఎం తెలిపారు. విధులకు తరచూ గైర్హాజరవుతున్న కార్మికుల ఆరోగ్య సమస్యలను తెలుసుకొని, అవసర మైన కౌన్సెలింగ్ అందించి వారు క్రమం తప్పకుండా విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆరోగ్యవంతమైన కార్మికులతోనే సంస్థ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. డీజీఎం (ఐఈడీ) కె. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగితో వైద్యులు, సిబ్బంది ఓర్పుగా వ్యవహరించాలని సూచించారు. నాణ్యమైన వైద్య సేవలతో



పాటు రోగుల్లో ధైర్యం నింపేలా సేవలు అందించాలని అన్నారు. గుర్తింపు కార్మిక సంఘం కార్యదర్శి సలంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ, వైద్యుల సేవలు సమాజానికి అమూల్యమని చెప్పారు.ప్రాణాలను కాపాడే బాధ్యతను నిర్వర్తిస్తున్న వైద్యులకు సమాజంలో ఎప్పుడూ ప్రత్యేక గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా సేవల్లో ప్రతిభ కనబర్చిన డాక్టర్ పాక శ్రీజకు సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ జారీ చేసిన ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని జీఎం ఎన్. రాధాకృష్ణ అందజేశారు.అలాగే కేకే-1 డిస్పెన్సరీలో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుగా పనిచేస్తూ ఇటీవల ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుగా ఎంపికైన నక్క సుష్మను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వర్ రావు, మెడికల్ అధికారి డాక్టర్ హుస్సేన్ ఖాన్ అర్ఫాత్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు ఘన సన్మానం

**జైపూర్, జూలై 1 (ప్రజా జ్యోతి)** జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా జైపూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవలందిస్తున్న వైద్యులను లయన్స్ క్లబ్ ఆఫ్ జైపూర్ పవర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ప్రజలకు నిస్వార్థంగా వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న వైద్యుల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.ఈ మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ జైపూర్ పవర్ అధ్యక్షులు లయన్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వైద్యులు సమాజానికి చేస్తున్న సేవలు అమూల్యమైనవని, వారి త్యాగం అంకితభావం ఎప్పటికీ మరువలేనివని అన్నారు.డాక్టర్ల సేవలకు గుర్తింపుగా ప్రతి సంవత్సరం డాక్టర్స్ డే ను నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ వెనంపెల్లి సాగర్, కోశాధికారి లయన్ చల్ల



సాయి నాథ్ రెడ్డి,మంతెన లక్ష్మణ్,గోనె నర్సయ్య,అంబాల రవీందర్ రెడ్డి,తాటిపల్లి శ్రీనివాస్,గుంత వెంకన్న,గుంత అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల సేవలు వెలకట్టలేనివి

**సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్లో జాతీయ వైద్యుల దినోత్సవం**

**జైపూర్, జూలై 1 (ప్రజా జ్యోతి)**సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల పాత్ర అమూల్యమని వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాలని జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి) జనరల్ మేనేజర్లు నరసింహారావు,మదన్మోహన్ అన్నారు బుధవారం ఎస్టిపిపి డిస్పెన్సరీలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జీఎం ఎం. నరసింహారావు మాట్లాడుతూ ప్రఖ్యాత వైద్యుడు డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ సేవలను స్మరించుకుంటూ ప్రతి ఏడాది జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఆరోగ్యాన్ని కాపాడి ప్రాణాలను రక్షించే వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేసే రోజే జాతీయ వైద్యుల దినోత్సవమని పేర్కొన్నారు.అనంతరం జీఎం ఎం. మదన్మోహన్ మాట్లాడుతూ వైద్యో నారాయణ హరి అన్నది భారతీయ సంస్కృతిలో వైద్యుల గొప్ప స్థానాన్ని తెలియజేస్తుందన్నారు. రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు తమ కుటుంబాలను సైతం పక్కనబెట్టి నిరంతరం సేవలందిస్తున్నారని కొనియాడారు.కరోనా మహమ్మారి సమయంలో వైద్యులు అందించిన సేవలు దేశం ఎప్పటికీ



మరువలేదని వారి అంకితభావం అందరికీ ఆదర్శమని అన్నారు. ఎస్టిపిపి డిస్పెన్సరీ వైద్యురాలు డాక్టర్ బి. జానకి, రిటైర్డ్ వైద్యుడు డాక్టర్ ప్రభాకర్ దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం(ఈ అండ్ ఎం)సూర్యనారాయణ రాజు,ఏజీఎం (ఓ అండ్ ఎం)వి.వి. సుధాకర్ రెడ్డి,ఏజీఎం (ఫైనాన్స్)బి. శ్రీధర్,ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ,సీఎంఓఏఐ బ్రాంచ్ అధ్యక్షుడు డి. పంతుల, ఎస్వో టు ఈడీ వెంకటయ్య, పర్సనల్ విభాగాధిపతి ఎస్.వి. రాజేశ్వర్ రావు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు

## వన్యప్రాణుల వేటగాళ్లను పట్టించిన డాగ్ హంటర్



**అభినందించిన అటవీ అధికారులు.**

**జన్నారం,జూలై1(ప్రజాజ్యోతి)** మంచిర్యాల డివిజన్ దేవపూర్ రేంజ్ దేవాపూర్ సౌత్ బీట్ లో సాంబార్ జింకను హతమార్చిన ఘటనలో మరియు ఆసిఫాబాద్ జిల్లా బిరియాని రేంజ్ పరిధిలో సాంబార్ జింకను హతమార్చి న ఘటనలో జన్నారం ఎఫ్ డి ఓ రామ్మోహన్ ఆదేశాల మేరకు డాగ్ స్క్వాడ్ సహాయంతో ప్రత్యేక దాడులు నిర్వహించి దేవాపూర్ సౌత్ బీట్ లో సాంబార్ జింక ను హతమార్చిన ముగ్గురిని, తిర్యానీ రేంజ్ పరిధిలో సాంబార్ జింకను వేటాడిన 21 మంది వేటగాళ్లలో ఐదుగురిని డాగ్ స్క్వాడ్ పట్టుకోగా వారికి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించి నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. వన్యప్రాణుల వేటగాళ్లను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన డాగ్ హంటర్ ను, డాగ్ స్క్వాడ్ బీట్ అధికారి అనిల్ కుమార్ ను మంచిర్యాల ఎఫ్ డి పి టి,డిఎఫ్ఓ, జన్నారం ఎఫ్ డి ఓలు అభినందించారు.ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ వన్యప్రాణుల ను వేటాడడం,చెట్లను నరకడం లాంటి అటవీ నేరాలు చేసేవారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ఐటీఐ-ఏటీసీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలపై అవగాహన



**జన్నారం,జూలై1(ప్రజాజ్యోతి)** ప్రభుత్వ ఐటీఐ -అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ జన్నారంలో నైపుణ్య శిక్షణా కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు బుధవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. మోటివేషనల్ స్పీకర్ పి. సంపత్ కుమార్ 'గ్రోత్ మైండ్‌సెట్', డా.రాంప్రసాద్ 'బిజినెస్ మైండ్‌సెట్ పై ప్రసంగించారు.విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలపై అతిథులు ప్రేరణాత్మక సందేశం అందించారు. సాంకేతిక నైపుణ్యాలతో పాటు జీవిత నైపుణ్యాలు, నిరంతర అభ్యాసం, క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వై. రమేష్ మాట్లాడుతూ జూలై-2026లో జరగనున్న ఏఐటిటి పరీక్షలకు సమగ్రంగా సిద్ధమై, అనంతరం నిర్వహించే క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లలో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వ ఐటీఐ -ఏటీసీ ప్రిన్సిపాళ్లు నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల అనుసంధానంపై అంకితభావంతో పనిచేస్తున్నారు. అందుకే ఇంజినీరింగ్ పట్టభద్రుల కంటే ఐటిఐ -ఏటీసీ విద్యార్థులకు బహుళజాతి సంస్థల్లో వేగంగా ఉద్యోగాలు లభిస్తున్నాయి”బి అని తెలిపారు.ఇండస్ట్రీ 4.0, ఆటోమేషన్, అడ్వాన్స్డ్ మాన్యుఫాక్చరింగ్ రంగాల్లో నైపుణ్యం కలిగిన విద్యార్థులకు భవిష్యత్తులో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఏఐ కారణంగా కొన్ని వైట్ కాలర్ ఉద్యోగాల స్వరూపం మారుతున్నప్పటికీ, పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యం కలిగిన బ్లూ కాలర్ ఉద్యోగాలకు డిమాండ్ మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ,తాడ్వాయి,సిరిసిల్ల ఐటిఐ ప్రిన్సిపాల్ లు సురేందర్, సీహెచ్. శ్రీధర్ రాజు, బి.రాములు,అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారుల న్యాయమైన డిమాండ్ల సాధనకు మూడో రోజు నిరాహార దీక్ష



జైపూర్, జూలై 1 (ప్రజా జ్యోతి)అధికారుల వేతన శ్రేణుల సవరణ, పనితీరు ఆధారిత ప్రోత్సాహక నగదు (పీఆర్పీ) బకాయిల చెల్లింపు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జైపూర్ మండలంలో సింగరేణి ఎస్టీపీపీలో అధికారుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారం మూడో రోజుకు చేరుకుంది.దీక్షలో పలువురు అధికారులు పాల్గొనగా, కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.అధికారుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.డిమాండ్ల పరిష్కారంలో జాప్యం కొనసాగితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అధికారుల సంఘం నాయకులు హెచ్చరించారు.

## సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



ఆసిఫాబాద్ జూలై 1,ప్రజా జ్యోతి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు అందించి, పూరించిన తర్వాత సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్ని మండలాల తహసిల్దార్లు, సూపర్వైజర్లతో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా సంబంధిత ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారం పంపిణీ చేయడం జరిగిందని, పూర్తి వివరాలతో ఫారం పూరించిన తర్వాత ఓటరు సంతకంతో కూడిన ఎన్యుమరేషన్ ఫారాలను బూత్ స్థాయి అధికారులు సేకరించి బి ఎల్ ఓ యాప్ లో డిజిటలైజ్ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారం నింపడం, సేకరించడంలో బూత్ స్థాయి ఏజెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, వి ఓ ఎ ల సహకారం తీసుకోవాలని తెలిపారు. సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఇంకా 23 రోజుల గడువు మిగిలి ఉందని తెలిపారు. ఓటరు తీసుకున్న ఎన్యుమరేషన్ ఫారం తిరిగి బూత్ స్థాయి అధికారులకు ఇవ్వకపోతే ఓటు గల్లంతయ్యే అవకాశం ఉందని, ఫారం తీసుకున్న ఓటరు తప్పనిసరిగా నింపి బూత్ స్థాయి అధికారులకు ఇచ్చే విధంగా గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, సూపర్వైజర్లు, ఎన్నికల విభాగం అధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో విధుల్లోకి.. వేతనాల పెంపుపైనా హామీ



ఆసిఫాబాద్ జూలై 1 ప్రజా జ్యోతి : గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పనిచేస్తున్న ఐసీటీ ఉద్యోగులను వారం రోజుల్లో విధుల్లోకి తీసుకుంటామని, అనంతరం వేతనాల పెంపుపై చర్యలు చేపడతామని ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ సంతోష్ బి.ఎం (ఐఏఎస్) హామీ ఇచ్చారు.తెలంగాణ సంక్షేమశాఖ ఐసీటీ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ప్రతినిధులు పలు డిమాండ్లతో డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రతి ఏడాది రెన్యువల్ పేరుతో ఉద్యోగులను ఇబ్బం దులకు గురిచేయకుండా 12 నెలల వేతనాలు చెల్లించాలని, రెసిడెన్షియల్ పాఠశాలల మాదిరిగా వేతనాలు పెంచాలని కోరారు.దీనిపై స్పందించిన అధికారులు, ఇప్పటికే టీజీటీఎస్‌కు సర్క్యులర్ జారీ చేశామని, ముందుగా ఉద్యోగులు విధుల్లో చేరాలని, అనంతరం వేతనాల పెంపు అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమలు

**ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించరాదు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల వెల్లడి**



ఖానాపూర్ జులై 1( ప్రజా జ్యోతి) నిర్మల్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత తోపాటు ప్రజా ప్రశాంతత దృష్ట్యా 01 జూలై 2026 నుంచి 31 జూలై 2026 వరకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఒక ప్రకటనలో వెల్లడించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సెక్షన్--30 అమలులో ఉన్న కాలంలో సంబంధిత పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, బహిరంగ సభలు, సమావేశాలు లేదా ప్రజలు అధిక సంఖ్యలో గుమికూడే కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ఎటువంటి చర్యలకు పాల్పడినా, లేదా ముందస్తు అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులు, పాల్గొన్న వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల హెచ్చరించారు.అదేవిధంగా, సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం, వదంతులు, మత విద్వేషాలు లేదా సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు, సందేశాలు, వీడియోలు లేదా ఇతర అభ్యంతరకర సమాచారాన్ని ప్రసారం చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలు చట్టాన్ని గౌరవించి పోలీసు శాఖకు సహకరించాలని, ఏదైనా సభ, సమావేశం లేదా ఇతర బహిరంగ కార్యక్రమాన్ని నిర్వహించాలనుకుంటే సంబంధిత పోలీసు అధికారులకు ముందస్తుగా దరఖాస్తు చేసి అనుమతి పొందిన తర్వాత మాత్రమే నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

## వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ



జైపూర్, జూలై 1 (ప్రజా జ్యోతి) సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ శ్రీరాంపూర్ ఏరియా ఆధ్వర్యంలో బుధవారం ఇందారం, రామారావుపేట్, గుడిపల్లి, కాన్కూర్ గ్రామాలకు చెందిన వికలాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు.శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మును గంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్హులైన వికలాంగులకు ట్రై సైకిళ్లను అందజేశారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ వికలాంగులు స్వయం సమర్థులుగా జీవించేందుకు అవసరమైన సహాయ సహకారాలను సింగరేణి సంస్థ ఎప్పటికప్పుడు అందిస్తోందని తెలిపారు.ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు నాయకులు, వికలాంగులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.అలాగే హనుమాన్ (ఎన్విరాన్‌మెంట్ విభాగం), హరినారాయణ (ఫారెస్ట్ విభాగం), వరలక్ష్మి (ఎస్టేట్ విభాగం), వాజీ సైదా యూనియన్ అధ్యక్షుడు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేయాలి: బొట్టుపెల్లి జైరాం

**యూరియా యాప్‌తో రైతులకు తిప్పలు..**

**రద్దు చేయాలంటూ డిమాండ్**



ఆసిఫాబాద్,జూలై 1 ప్రజా జ్యోతి : యూరియా బుకింగ్ కోసం ప్రవేశపెట్టిన యాప్ కారణంగా గ్రామీణ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆసిఫాబాద్ రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బొట్టుపెల్లి జైరాం ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వాంకిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ సమస్యను ఇటీవల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.యాప్ ద్వారా బుకింగ్ తప్పనిసరి చేయడంతో రైతులు మీ సేవ కేంద్రాలు, ఆన్‌లైన్ సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకుంటున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది రైతులకు యాప్ వినియోగంపై అవగాహన లేక ఎరువుల కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ పనుల రద్దీ సమయంలో ఈ విధానం రైతులకు మరింత భారంగా మారిందని చెప్పారు.రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్‌ను వెంటనే రద్దు చేసి, రైతులు నేరుగా ఎరువులు పొందేలా సులభమైన విధానాన్ని అమలు చేయాలని బొట్టుపెల్లి జైరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రత్యేక సమగ్ర సవరణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 1, జూలై (ప్రజాజ్యోతి):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు. బుధవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళలతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీలు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రజలకు ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయడం జరిగిందని, ఫారాలు పూరించిన అనంతరం వాటిని బూత్ స్థాయి అధికారులు సేకరించి బిఎల్ఓ యాప్ ద్వారా డిజిటలైజ్ చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలచే నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్లు ప్రజలకు ఎన్యూమరేషన్ ఫారాలు సక్రమంగా పూరించడంలో సహకరించాలని, స్పష్టమైన మరియు సరైన సమాచారాన్ని నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏజెంట్లను ఏర్పాటు చేయాలని కోరారు. జూలై 24వ తేదీ వరకు మాత్రమే గడువు ఉన్నందున, వివరాలు నింపిన ఎన్యూమరేషన్ ఫారాలను సమయానికి అందించని పక్షంలో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత ప్రజలకు ఫారాలు పూరించడంలో సహకరించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడు ఓటు హక్కు పొందేలా ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేయాలని పేర్కొన్నారు. సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా 2002 సంవత్సరంలో ఓటు హక్కు పొందిన వారి కుటుంబ సభ్యుల అనుసంధానంతో ఈ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 72 శాతం అనుసంధాన ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. అలాగే బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించేలా చర్యలు తీసుకోవాలని, డబుల్, షిఫ్టెడ్, మరణించిన ఓటర్ల తొలగింపు ప్రక్రియను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం కోసం వాలంటీర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఎన్సీసీ విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియను విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీలు సంపూర్ణ సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆహార వ్యాపారస్తులు ఆహార భద్రతా ప్రమాణాలను విధిగా అమలు చేయాలి



జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 1 (ప్రజా జ్యోతి)**ప్రతి ఆహార వ్యాపార సంస్థ విధిగా పరిశుభ్రత ప్రమాణాల ను పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. బుధవారం స్థానిక భుక్తాపూర్‌లోని తనిష్క్ ఫ్యామిలీ రెస్టారెంట్‌లో ఆహార వ్యాపారులకు అవగాహన కల్పించేందుకు సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో పరిశు భ్రత, నిబంధన లు, ఆహార భద్రతా, ధృవీకరణ' (ఫాస్టక్) శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రతి ఆహార వ్యాపార సంస్థ నిర్వాహకులు విధిగా పరిశుభ్రత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. ప్రజలందరికీ సురక్షితమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించడమే ధ్యేయంగా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఆహార భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ప్రతి వ్యాపారి తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ఎఫ్.ఎస్.ఎస్.ఐ.ఐ లైసె న్స్ కలిగి ఉండాలని, దాంతో పాటు ఫోస్టాక్ శిక్షణ ధృవీకరణ పత్రాన్ని సైతం పొంది ఉండాలని ఆయన సూచించారు. జిల్లాను సురక్షిత ఆహార కేంద్రంగా మార్చేందుకు వ్యాపారులందరూ యంత్రాంగానికి సహకరించాలని పిలుపు నిచ్చారు. ఆహార భద్రతా అధికారి సునీత మాట్లాడుతూ, నిబంధనల అమలుపై వ్యా పారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర స్థాయిలో ఎఫ్. ఎస్. ఎస్. ఐ. ఐ పర్యవేక్షణ ఉం టుండగా, కేంద్ర ప్రభుత్వం ఈ ఫోస్టాక్ శిక్షణా కార్యక్రమాన్ని అమలు చేస్తోందని వివరించారు. వినియోగదారుల న మ్మకం, భద్రత దృష్ట్యా ప్రతి వ్యాపారి తమ కౌంటర్ల వద్ద ఎ ఫ్.ఎస్.ఎస్.ఐ.ఐ లైసెన్స్, ఫో స్టాక్ సర్టిఫికేట్లను అందరికీ స్పష్టంగా కనిపించేలా ప్రదర్శిం చడం చట్టరీత్యా తప్పనిసరని ఆమె పేర్కొన్నారు.అనంతరం శిక్షణ విజయ వంతంగా పూర్తి చేసుకున్న స్థానిక వ్యాపారులకు సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్ర తినిధులు కో-ఆర్డినేటర్ టి. సింధు, స్టేట్ ఇంచార్జి ఎస్. బాల కిరణ్, జి.ఎం. కె.దీపు కు మార్, ఫీల్డ్ ఎగ్జి క్యూటివ్‌లు అమరేందర్, సోహెల్, వ్యాపా రస్తులు, ఇతర తదితరులు పాల్గొన్నారు.

## గాంధారి మైసమ్మ జంక్షన్‌లో భద్రతా చర్యల పరిశీలన



**రామకృష్ణాపూర్,జూలై 1(ప్రజా జ్యోతి):**బోనాల జాతర నేపథ్యంలో రామకృష్ణాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గాంధారి మైసమ్మ జంక్షన్ వద్ద మందమర్రి సీఐ రమేష్,రామకృష్ణాపూర్ ఎస్ఐ జే. శ్రీధర్, కాసిపేట ఎస్ఐ అంజనేయులు రోడ్డు భద్రతా చర్యలను పరిశీలించారు. రద్దీ దృష్ట్యా సెంట్రల్ లైటింగ్, వీధి దీపాల ఏర్పా టుపై ఫోర్‌లైన్ అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భం గా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హెల్మెట్ సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి లేదా మొబై ల్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని అవగాహన కల్పించారు

## ట్రాక్టర్ -ద్విచక్రవాహనం ఢీ ఒకరు మృతి



**జన్నారం,జూలై1(ప్రజాజ్యోతి)** ట్రాక్టర్ ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసు కుంది. జన్నారం మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన పంచెరుపుల శ్రీనివాస్ (46) అనే వ్యక్తి బుధవారం పని నిమిత్తం జన్నారం మండ ల కేంద్రానికి వచ్చి సరుకులు తీసుకొని వెళ్తుండగా మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ సమీపం లో మందపల్లి వైపు వెళ్తున్న ట్రాక్టర్ ఢీకొని మృతి చెందాడు. మృతుడు శ్రీనివాస్ భార్య రజిత మండల కేంద్రంలోని ప్రైవేట్ స్కూల్లో టీచర్ గా పని చేస్తుంది.మృతుడు శ్రీనివాస్ కు భార్య రజిత,ఇద్దరు కుమారులు ఉన్నారు.

## చినుకు పడితే చీకటి

కరెంట్ లేక పల్లెల్లో చీకటిమయం

ముందస్తు ప్రత్యన్మయ ఏర్పాట్లు లేక కరెంటు కొర్రి



**కొమరం భీం జిల్లా ప్రతి నిధి ( వాంకిడి ) జూలై 01 ప్రజా జ్యోతి** కొము రంభీం జిల్లా కేంద్రం లోని వాంకిడి మండల కిరిడీ గ్రామానికి కరెంటు లేక స్థానికంగా చీకటిమయం అసలే వర్షాకాలం కరెంటు లేకపోవడంతో నాన్న అవస్థలు పడుతున్న గ్రా మ ప్రజలు పల్లె ప్రజల కరెంటు సమస్య పైన పట్టించుకోని ప్రభుత్వ అధికారులు ప్రజాసేవని మరిచిన వైనం ప్రజా సేవని మరిచిన ప్రభుత్వ ఉద్యోగులను వెంటనే తొలగించి సరైన సమయంలో సరిగా సేవలందే విధంగా చూడాలని కోరిన స్థానికులు

## భారీ వర్షానికి ఇంట్లోకి వరద నీరు



**లక్ష్మణ చాంద, జూలై 1 (ప్రజా జ్యోతి)** లక్ష్మణ చాంద మండల కేంద్రంలో మంగళవారం రోజున అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి గ్రామానికి చెందిన మందుల నవీన్ ఇంట్లోకి వరద నీరు చేరింది. పోలీస్ స్టేషన్ వద్ద గల కల్వర్టులో నీరు నిల్వ ఉండి పోవడం వలన దగ్గర ఉన్న కాలనీ వాసులకు ఇళ్లలోకి నీరు రావడంతో ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజుకు అర్ధరాత్రి ఫోన్లో కాలనీ వాసులు తెలపడంతో అర్ధ రాత్రి జేసీబీ సహాయంతో కాల్వను శుభ్రపరచి నిల్వ ఉన్న నీటిని తొలగించడం తో కాలనీవాసులు గ్రామ సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులను బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఫారెస్ట్ బీట్ అధికారి అరెస్ట్

**రూ.1.50 లక్షలు డిమాండ్ చేసి, రూ.50 వేల రూపాయ లు వసూలు చేసినట్లు ఆరోపణ**

**నిందితుడి అరెస్ట్,రిమాండ్**

**తలమడుగు ఎస్ఐ డి రాధిక**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 1 (ప్రజా జ్యోతి)** రైతులను బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఫారెస్ట్ బీట్ అధికారి కృష్ణా నాయక్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తర లించినట్లు తలమడుగు ఎస్ ఐ డి రాధిక తెలిపారు. ఆది లాబాద్ జిల్లా తలమడుగు మండలం కజ్జర్ల గ్రామానికి చెందిన రైతులు చింతలపెల్లి జైభరత్ రెడ్డి, తాండ్ర మహేష్, తాండ్ర నర్సింహులు, యెల్మ రఘువరన్ రెడ్డి ఇచ్చిన ఫిర్యా దు మేరకు ఫారెస్ట్ బీట్ ఆఫీస ర్ కృష్ణ నాయక్‌పై కేసు నమో దు చేసి అరెస్ట్ చేసినట్లు తల మడుగు ఎస్ హెచ్ ఓ డి. రా ధిక తెలిపారు. ఫిర్యాదు వివ రాల ప్రకారం, కజ్జర్ల-- దేవా పూర్ గ్రామాల మధ్య రహదా రి ఇరువైపులా అటవీ శాఖ ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన అ వెన్యూ ప్లాంటేషన్‌కు రైతులు తమ పొలాల్లోని పంట అవశే షాలను తగులబెట్టిన సమ యంలో ప్రమాదవశాత్తు మం టలు వ్యాపించి కొంత నష్టం వాటిల్లింది.దీనిని ఆసరాగా చేసుకున్న నిందితుడు కృష్ణ నాయక్, రైతులను బెదిరిస్తూ మొక్కలకు జరిగిన నష్టానికి పరిహారంగా రూ.1,50,000 ఇవ్వాలని డిమాండ్ చేశాడు. డబ్బులు ఇవ్వకపోతే క్రిమిన ల్ కేసులు నమోదు చేస్తానని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ బెదిరింపులకు భయపడి చింతలపెల్లి జైభరత్ రెడ్డి రూ.25,000, యెల్మ రఘువ రన్ రెడ్డి రూ.10,000, తాండ్ర మహేష్ రూ.7,500, తాండ్ర నర్సింహులు రూ.7,500 చొప్పున మొత్తం రూ.50,000 నింది తుడికి ఇచ్చినట్లు దర్యాప్తు లో వెల్లడైంది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన తలమడుగు పోలీ సులు నిందితుడు కృష్ణ నా యక్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్ హెచ్ఓ డి. రాధిక తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి హోదాను దుర్వినియోగం చేసి ప్రజలను బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసు కుంటామని ఆమె హెచ్చరిం చారు.

# సింగరేణిని కుంభకోణాల ఖనిగా మార్చారు





**మాజీ మంత్రి హరీష్ రావు**

**సింగరేణిలో భారీ స్కాంలపై అసెంబ్లీలో చర్చకు సిద్ధం**

**మంచిర్యాల, 1,జూలై ( ప్రజా జ్యోతి):**సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కుంభకోణాల నిలయంగా మార్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు తీవ్ర ఆరోపణ లు చేశారు. మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం క్యాతనపల్లిలో నిర్వహించిన సింగరేణి కార్మికుల సమ్మేళనంలో పాల్గొన్న ఆయన పీపీటి ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో సింగరేణి తీవ్ర నష్టాల్లోకి వెళ్లిందని, సంస్థ ప్రతిష్ట దెబ్బతిందన్నారు.తెలంగాణ ఉద్యమంలో బొగ్గు గని కార్మికుల పాత్రను ఎవరూ మరచిపోలేరని, తెలంగాణ రాష్ట్ర సాధనలో కార్మికు లు చేసిన త్యాగాలు అపారమని హరీష్ రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో సింగరేణి అభివృద్ధి పథంలో పయనించిందని, డిపెం డెంట్ ఉద్యోగాలు కల్పించడం, కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిపై రాజకీయ జోక్యం పెరిగి సంస్థ వ్యవస్థ దెబ్బ తింటోందని ఆరోపించారు.ఓబీ టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికేట్ పేరిట కొత్త నిబంధనలు తీసుకొచ్చి, నచ్చిన వారికి కాంట్రాక్టులు కట్టబెట్టారని ఆయన ఆరోపించారు. గతంలో లేని నిబంధనలను అమలు చేసి సంస్థకు కోట్ల రూపాయల నష్టం కలిగించారని, దీనిపై ఆర్టీఐ ద్వారా సేకరించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలి పారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సోలార్ విద్యుత్ ప్రాజెక్టుల విషయంలో కూడా భారీ అక్రమా లు జరిగాయని ఆయన అన్నారు. అవసరానికి మించి సోలార్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసి సంస్థపై ఆర్థిక భారం మోపారని, మార్కెట్ ధరల కంటే అధిక వ్యయంతో పనులు అప్పగించారని ఆరోపించా రు. వందల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయిందని, ఈ ప్రాజెక్టులు ఇప్పటికీ పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి రాలేదని అన్నారు.జైపూర్ పవర్ ప్లాంట్ వ్యవహారంలో సరైన అనుమతులు లేకుండానే ముందుకు వెళ్లారని ఆరోపించారు. పీపీఏ లేకపోవడంతో రుణాలు నిలిచిపోయాయని, ప్రాజెక్టు ఆలస్యమవడం వల్ల సింగరేణిపై రోజుకు కోట్ల రూపాయల భారం పడుతోందన్నారు. కమీషన్ల కోసమే ప్రాజెక్టులు చేపడుతున్నారని విమర్శించారు. సింగరేణి బొగ్గు నిల్వల విషయంలో కూడా అనేక అనుమానాలు ఉన్నాయని హరీష్ రావు అన్నారు. లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలపై స్పష్టత లేదని, రికార్డులలో చూపిస్తున్న లెక్కలు వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉన్నాయని ఆరోపించారు. దీనిపై స్వతంత్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.డీజిల్ కొనుగోళ్లు, జెలిటిన్ స్టిక్స్ కొనుగోళ్లలో కూడా కుంభకోణాలు జరిగాయని, ఆర్టీఐ ద్వారా అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కొనుగోలు విధానాల్లో మార్పులు చేసి సంస్థకు నష్టం కలిగించారని ఆరోపించారు.డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులను మోసం చేసిందని హరీష్ రావు విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వేలాది మందికి ఉద్యోగాలు కల్పించామని, ప్రస్తుతం కారుణ్య నియామకాలను దాదాపు నిలిపివేశారని అన్నారు. కార్మికుల కుటుంబాల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆడుకుంటోందని మండిపడ్డారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతిపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ నిర్వహించాలని, అన్ని ఆధారాలను సమర్పించేం దుకు తాము సిద్ధంగా ఉన్నామని హరీష్ రావు సవాల్ విసిరారు. తాను చేస్తున్న ఆరోపణలు తప్పని నిరూపిస్తే రాజీనామా చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. సింగరేణిని కాపాడుకోవడానికి కార్మికులు, ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఏకం కావాలని పిలుపునిచ్చారు.

# రాజకీయ పార్టీల సహకారం తోనే ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ విజయవంతం





**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 1, (ప్రజా జ్యోతి)** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజ న్) ప్రక్రియను జిల్లాలో అత్యం త పారదర్శకంగా, విజయవంతంగా పూర్తి చేయడానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకరిం చాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోద య్యేలా చూడాలని, అలాగే జాబితాలో తప్పుల సవరణ, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాల్లో రాజకీయ పార్టీలు క్రియాశీలక పాత్ర పోషించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఆర్డీఓ జగదీ శ్వర్‌రావు, వైస్ చైర్మన్ రోహిత్, ఎన్నికల విభాగం పర్యవేక్ష కురాలు నలంద ప్రియ, పట్టణ తహసిల్దార్ శ్రీనివాస్ లతో పా టు వివిధ రాజకీయ పార్టీల ముఖ్య ప్రతినిధులు, ఎన్నికల విభాగపు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యులకు శుభాకాంక్షలు తెలిపిన గౌతమ్ మోడల్ పాఠశాల విద్యార్థులు

**దిలావర్ పూర్ , జూలై 1,( ప్రజాజ్యోతి ).** ప్రజారోగ్యానికి వైద్యులు అందించిన నిస్వార్థ సేవ, కరుణ మరియు కీలకమైన కృషిని గౌరవిస్తూ, ప్రతి సంవత్సరం జూలై 1న భారతదేశం అంతటా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని (వైద్యుల దినోత్సవం) జరుపుకుంటారు. ఈ సందర్భంగా వైద్య వృత్తి నిర్వహిస్తున్న వైద్యులందరికీ గౌతం మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు డాక్టర్ సంతోష్ రాజ్ డాక్టర్ సుచిన్ డాక్టర్ శ్రీనివాస్ ను కలిసి జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ లో వైద్యుల సేవలు ఎనలేవని అని కొడియాడారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ మోడల్ విద్యా సంస్థల డీన్ రామదాసు అకాడమిక్ కోఆర్డినేటర్ సాయినాథ్ ,ప్రిన్సిపల్ జగతి పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆరోగ్యమే ఉజ్వల భవిష్యత్తుకు పునాది





జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**మూడో విడత 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్**

**ప్రతి ప్రభుత్వ పాఠశాలలో న్యూట్రీ గార్డెన్లు, పరిశుభ్రత, మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి**

**ఆరోగ్యవంతమైన విద్యార్థులే అభివృద్ధి చెందిన సమాజానికి బలమైన పునాది**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 1 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు నాణ్యమైన విద్య తో పాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారానే ఉజ్వల భవి ష్యత్తును నిర్మించుకోగలరని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం స్థానిక రెవెన్యూ గార్డెన్‌లో నిర్వహించిన 'ఆరోగ్య పాఠశాల' మూడో విడత జిల్లా స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆరోగ్య పాఠశాల బుక్‌లెట్‌తో పాటు పోక్సో చట్టం--2012పై అవగాహన పో స్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఆరోగ్యం మూలాధారమని పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, సమతుల్య ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, శారీరక వ్యాయామం, యోగా, క్రీడలు, జీవన నైపుణ్యాలపై నిరంతర అవగాహన కల్పించా లని సూచించారు. ప్రతి ప్రభు త్వ పాఠశాలలో న్యూట్రీ గార్డె న్లు ఏర్పాటు చేసి తాజా ఆకు కూరలు, కూరగాయల వినియోగంపై విద్యార్థులకు అవ గాహన కల్పించాలని, ఎంపీడీఓలు, ఏపీఓలు, ప్రధానోపా ధ్యాయులు సమన్వయంతో అందుబాటులో ఉన్న నిధుల ను వినియోగించాలని ఆదేశిం చారు. అలాగే పాఠశాలల్లో కాంపౌండ్ వాల్స్, బోర్‌వెల్ రీఛార్జ్ వ్యవస్థలు, రూఫ్ టాప్ రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేయాలని, మధ్యా హ్న భోజన పథకంలో పూర్తి స్థాయిలో ఎల్పీజీ వినియోగం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. యుక్తవయస్సులో విద్యార్థులకు ఎదుర య్యే శారీరక, మానసిక మా ర్పులపై శాస్త్రీయ అవగాహన కల్పించాలని, ముఖ్యంగా బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, రుతుక్రమ నిర్వహణ, పోషకా హారం, రక్తహీనత నివారణపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని తెలిపారు. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు. యాక్టి విటీ




బేస్డ్ లెర్నింగ్ ద్వారా వి ద్యార్థుల్లో సృజనాత్మకత, సా ధారణ విజ్ఞానం పెంపొందిం చాలని, ప్రతి శనివారం వ్యక్తి త్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీష్ ప్రావీణ్యంపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలని చెప్పారు. కేజీబీవీల్లో విద్యార్థుల నమోదును 30 శాతం పెంచడంతో పాటు హాజ రు శాతాన్ని 90 శాతానికి చేర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య, కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు యోగా ఫిట్‌నెస్ కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి పాఠశాలలో కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేసి పోక్సో చట్టంపై అవగా హన కల్పించాలని ఆదేశించా రు. ఆరోగ్య పాఠశాల కార్యక్ర మంలో నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం సాధించిన పాఠ శాలలకు ప్రత్యేక అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేస్తా మని ప్రకటించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థుల ప్రవేశాల సంఖ్య పెంచిన ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించి ప్ర శంసాపత్రాలు అందజేశారు. అలాగే బాసర ఐఐఐటి లో సీ ట్లు సాధించిన 8మంది విద్యా ర్థులను కలెక్టర్ సత్కరించి అభినందించారు. కార్యక్రమానికి ముందు డాక్టర్స్ డే సంద ర్భంగా వైద్యశాఖ అధికారులతో కలిసి కలెక్టర్ కేక్ కట్ చే సి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సం స్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఈఓ మాధవి, డీఐఈఓ గణేష్ జాదవ్, జడ్పీ సీఈఓ రవి, డిఆర్డీఓ రవీందర్, డిపిఓ రమేష్, డి ఎం అండ్ ఎచ్ఓ డా.సాధన, డబ్ల్యూఓ మిల్కా, ఆర్టీసీ డిఎం సాయన్న, ఆరోగ్య పాఠశాల కోఆర్డినేటర్ అజయ్, ఎంపీడిఓ లు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, కేజిబివి ప్రత్యేక అధి కారులు, తదితరులు పాల్గొ న్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే: కలెక్టర్ కె.హరిత



**కేరమేరి జులై 1 ప్రజా జ్యోతి** విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. కెరమెరి మండలం అగర్వాడ గ్రామంలో సర్పంచ్ రోజా సోనాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపించాలని, ఉపాధ్యాయులు 100 శాతం హాజరు నమోదుకు కృషి చేయాలని సూచించారు. గ్రామ సమస్యలపై స్పందించిన కలెక్టర్ రహదారులు, మురుగు కాలువలు, రేషన్ షాప్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆడే ప్రకాష్ సర్పంచ్ ఉపాధ్యాయులు పంచాయితి పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పక డ్బందీగా నిర్వహించాలి



**ఆదిలాబాద్ బ్యూరో,జూలై 01, (ప్రజా జ్యోతి)** ఎస్. ఐ.ఆర్. ప్రక్రియ పకడ్బం దిగా, పారదర్శకంగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. బుధవారం భో రజ్ మండలం పెండల్ వాడ గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఓటర్ల జాబితా ప్రత్యే క సంక్షిప్త సవరణ) ప్రక్రియను ఆయన క్షేత్ర స్థాయిలో ఆకస్మి కంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరు గుతున్న ఓటర్ల నమోదు, సవరణల ప్రక్రియ వివరాలను, బిఎల్ ఓలను అడిగి, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాటా డుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమేల క్ష్యంగా ఈ ప్రత్యేక సవరణ ప్ర క్రియ సాగాలని స్పష్టం చేశా రు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓలు) ఇంటింటికీ తిరి గి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులను గుర్తించి ఓటర్లు గా నమోదు చేయించాలని, అలాగే జాబితాలో మార్పులు, చేర్పులు, తప్పుల సవర ణలను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని హెచ్చరిం చారు. క్షేత్ర స్థాయిలో సిబ్బం దికి ఎదురవుతున్న సమస్య లను, ఓటర్ల నమోదు పురోగ తిని ఆయన అడిగి తెలుసు కున్నారు. ఈ క్షేత్ర స్థాయి పరి శీలన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, తహ సీల్దార్ బాబుసింగ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియా, గ్రామ సర్పంచ్ లస్మన్న, వివిధ బూత్‌ల సూపర్ వైజర్లు, బిఎల్ఓలు, గ్రామ రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వి. హనుమంతరావు ని పరా మర్శించిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 1 (ప్రజా జ్యోతి )**హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ప్రభుత్వ స లహాదారులు వి.హ నుమంత రావుని ఆది లాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్య క్షులు డా. నరేష్ జాద వ్ మర్యాదపూర్వ కంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగితె లుసుకొని పరామ ర్శించారు.ఈ సందర్భంగా డా. నరేష్ జా దవ్ మాట్లాడుతూ వి. హను మంతరావు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసే వలోకి తిరిగి రావాలని ఆకాం క్షించారు. ఆయనతో పాటూ టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం శేఖర్ తదితరులు ఉన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ముందస్తు అనుమతులు లే కుండా ప్రజా బహిరంగ కార్య క్రమాలు,సభలు, ర్యాలీలు నిషేధం**

**జూలై నెల 31 తారీఖు వరకు నిబంధనలు వర్తిస్తాయి**

**నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు**

**ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 1 (ప్రజా జ్యోతి)**శాంతి భద్రతల పరిరక్షణ దృ ష్ట్యా, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమా లు, అవాంఛ నీయ సంఘట నలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుండా, సవ్యంగా కొ నసాగించడానికి జూలై ఒకటి నుండి 31 వరకు జిల్లా వ్యా ప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమ లులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తె లియజేశారు. ఈ మేరకు బు ధవారం స్థానిక పోలీసు ము ఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ వివ రాలను వెల్లడించారు. ఈ సం దర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ – 18 61 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊ రేగిం పులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని,సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధి త ఆయుధాలు, కత్తులు, కర్ర లు, దుడ్డ కర్రలు, తుపాకు లు, పేలుడు పదార్థాలు, దు రుద్దేశంతో నేరాలను ఉసిగొలి పేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశా లు, జనస మూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అను మతులు లేవని తెలిపారు. ప్ర చార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచిం చారు. చట్ట ప్రకారం జారీ చే సిన ఆదేశాలను ఎవరైనా ఉ ల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకా రం శిక్ష అర్హులవుతారని సూ చించారు. నిషేధంలో ఉన్న ని బంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలి పారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు. నిబంధనలను అతి క్రమించి ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకో బడతాయని హెచ్చరించారు.

## 5వ వార్డులో ఎస్ఐఆర్ ప్రత్యేక ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమం



**ఖానాపూర్ జూలై 1( ప్రజా జ్యోతి )**ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్) ప్రత్యేక ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమంలో, ఇంటింటా నిర్వహిస్తున్న ఓటరు జాబితా మ్యాపింగ్ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ మేస పోసమ్మ కుమారుడు సతీష్ ఎస్ ఐ ఆర్ సూపర్ వైజర్ కిషన్ బి ఎల్ ఓ పుష్ప అధికారులతో కలిసి పాల్గొని సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఓటరు పేరు ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటరు జాబితాలో నమోదు కావాలని, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేర్ల సవరణలు, ఇతర వివరాలు నిబంధనల ప్రకారం సక్రమంగా నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రత్యేక ఓటరు జాబితా సర్వేకు సంబంధించి ప్రజలకు ఏవైనా సందేహాలు, సమస్యలు లేదా ఓటరు నమోదుకు సంబంధించిన ఇబ్బందులు ఎదురైతే, నాయకులు అధికారులు ఎల్లప్పుడూ తమ సహాయ సహకారాలు అందుబాటులో ఉంటాయని. ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణే తమ లక్ష్యమని, ప్రజలు నిర్భయంగా తమను సంప్రదించాలని సంబంధిత అధికారులు ప్రజలను కోరారు.

## బంగారి గూడ బ్రిడ్జిపై ఘోర రోడ్డు ప్రమాదం

**బ్రిడ్జి పైన స్కూటీ, ఆటోను ఢీ కొట్టిన కారు**

**ఒకరి మృతి, నలుగురి కి తీవ్ర గాయాలు**

**కారు డ్రైవర్ అజాగ్రత్త వల్లే ఈ ప్రమాదం, పరారీలో కారు డ్రైవర్**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 1 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ లోని బంగారి గూడ బ్రిడ్జిపై ఘోర రోడ్డు ప్ర మాదం సంభవించింది. ఆది లాబాద్ వైపు వేగంగా వస్తున్న ఓ కారు ఎదురుగా వస్తున్న స్కూటీతో పాటు ఆటోని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో కారు ఢీకొనడంతో స్కూటీ పై ప్రయాణిస్తున్న వ్యక్తి బ్రిడ్జిపై నుంచి కింద పడటంతో తీవ్రగా యాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడిని అస్తాక్ యాదవ్ గా గుర్తించారు. ఆయన పార్ది (కే) గ్రామాని కి చెందినవాడని తెలిసింది. ఆటోలో డ్రైవర్ తో పాటు న లుగురు వ్యక్తులు ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిని అంబులెన్స్‌లో రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు, కారు డ్రైవర్ పరారీలో ఉన్నారు. ఈ ప్రమాదానికి కారు డ్రైవర్ అజా గ్రత్తగా అతి వేగంగా నడుపడం వెల్లనే ఈ ప్రమాదం సంబం ధించిందని స్థానికులు తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలి యాల్సి ఉంది. పోలీసులు కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏరియా ఆసుపత్రిలో సైబర్ నేరాలపై అవగాహన



**రామకృష్ణాపూర్,జూలై 1(ప్రజా జ్యోతి):**రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో బుధవారం సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్ మాట్లాడుతూ రోజురోజుకు సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితులకు బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, ఆధార్ తదితర వ్యక్తిగత సమాచారం వెల్లడించవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా జాగ్రత్త వహించాలని చెప్పారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయడం లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. త్వరగా ఫిర్యాదు చేస్తే నష్టపోయిన నగదు తిరిగి పొందే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా అస్పత్రి వైద్యులు, వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను ఆక స్మికంగా తనిఖీ చేసిన డిఈఒ



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 1 (ప్రజా జ్యోతి)** జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి బుదవారం జిల్లా కేంద్రంలోని తాటిగూడ ప్రభు త్వ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల లను ఆకస్మి కంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరి క్షించారు. పదవ తరగతి వి ద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయు లకు సూచించారు. విద్యార్థులు ప్రతి దినము పాఠశాలకు వచ్చేలాగా చూడాలని కోరారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**తలమడుగు, జూలై 1 (ప్రజా జ్యోతి)**తలమడుగు మండలంలోని పల్లిబి గ్రామానికి చెందిన మ్యాన ఆనంద్, బోజనపల్లి నారాయణ ఇటీవల స్వర్గస్తు లైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బుదవారం వారి కుటుంబ స భ్యులను పరామర్శించారు. నారాయణ కుటుంబానికి ఆర్థి క సహాయం అందజేశారు.వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారమ్ లు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**సిరికొండ, జూలై 1 (ప్రజా జ్యోతి)** ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా "సార్" ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం లో భా గంగా బుధవారం ఖానాపూర్ నియోజకవర్గం, సిరికొండ మండలం లోని వాయిపేట్ గ్రా మపంచాయతీ 49 బూత్ బి ఎల్ ఓ తో వాయిపేట్ బిఎల్ ఎ పెందూర్ బాదిరావు తో కలిసి ప్రతి ఓటర్ ఇంటికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్యూమరేషన్ ఫామ్‌లు అందజేశారు. 51 బూత్ ఫకీర్ నాయక్ తండాలో కూడా ఫారం ఎలా పూరించాలి, వ్రాయడం గురించి చెప్పి ఎన్యూమ రేషన్ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ్ పటేల్ గ్రామస్తులుకు ఓటు విలువ గురించి తెలిపారు. ఈ కా ర్యక్రమంలో సిరికొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంచం లక్ష్మన్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చవాన్ ప్రకాష్, మాజీ మండల అధ్యక్షులు షేక్ ఇమామ్, కిసాన్ పటేల్, ఆడే మహేందర్, జాదవ్ రాధే శ్యామ్, గ్రామ సర్పంచ్ చిక్రం రాము, గంగాసా గర్ గ్రామ పటేల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మీ సేవ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**పెండల్‌వాడలో నూతన మీసే వ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**హనుమాన్ ఆలయంలో కలె క్టర్ ప్రత్యేక పూజలు**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 1 (ప్రజా జ్యోతి)** మీసేవ కేంద్రం సేవలను ప్రజ లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. భోరాజ్ మండలం పెండల్‌వాడ గ్రామంలో బుధవారం నూతనంగా ఏ ర్పాటు చేసిన మీసేవ కేంద్రా న్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత మెరుగ్గా, వేగంగా అందాలనే ఉద్దేశంతోనే ఈ నూతన మీసేవ కేంద్రాన్ని అందుబా టులోకి తీసుకువచ్చినట్లు తె లిపారు. వివిధ రకాల ప్రభు త్వ ధృవీకరణ పత్రాలు, సంక్షే మ పథకాల దరఖాస్తుల కోసం గ్రామస్తులు దూర ప్రాంతా లకు వెళ్లే పనిలేకుండా, ఈ కేంద్రం ద్వారా స్థానికంగానే సేవలు పొందవచ్చని పేర్కొ న్నారు.కేంద్ర నిర్వాహకులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. గ్రామంలోనే ఈ సేవలు అందుబాటులోకి రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్ గ్రామంలోని హనుమాన్ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి ప్ర త్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రా, తహసీల్దార్ బాబు సింగ్, మీసేవ పర్యవేక్షకురాలు నలంద ప్రియా, ఈడీఎం రవి, కేంద్రని ర్వాహకురాలు గుమ్మడి ఆయేషా, సర్పంచ్ లాస్యన్న, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బేలా పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలలో భాగంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో అసాంఘిక కార్యకలా పాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**విజిబుల్ పోలీసింగ్ తో ప్రజలలో విశ్వాసం మరింత పెరిగేలా చేయాలి**

**గంజాయి రహిత ఆదిలాబాద్ జిల్లా నిర్మాణానికి ప్రతి పోలీసు కృషి చేయాలి**





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 1 (ప్రజా జ్యోతి)** వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పీఎస్ బుధవారం బేలా పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, వివిధ రికార్డులు, సీసీ టీ ఎన్ ఎస్ నమోదు, కేసుల నిర్వహణ, సిబ్బంది పరేడ్, లాటరీ డ్రిల్, పోలీస్ స్టేషన్‌లోని వా హనాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బేలా పోలీస్ స్టేషన్ మహారాష్ట్ర రాష్ట్ర సరిహద్దుకు ఆనుకుని ఉన్నందున గంజాయి, మట్కా, గ్యాంబ్లింగ్, పీడీ ఎస్ బియ్యం అక్రమ రవాణా, ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, నంబర్ ప్లేట్ లేని వాహనాల సంచారం వంటి చట్టవి రుద్ధ కార్యకలాపాలపై నిరం తరం నిఘా ఉంచాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కదలికలను ఎప్పటి క ప్పుడు తనిఖీ చేస్తూ శాంతిభ ద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామాన్ని క్రమం తప్పకుండా సందర్శిస్తూ వీపీఓ విధానాన్ని సమర్థ వంతంగా అమలు చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ విజిబుల్ పోలీసింగ్ నిర్వ హించాలని తెలిపారు. నీతి, నిజాయితీతో విధులు నిర్వర్తి స్తూ ప్రజల్లో పోలీసులపై గౌరవం, విశ్వాసం మరింత పెరిగేలా పని చేయాలని సూచించారు. సమాజంలో పోలీసు ప్రతిష్ఠకు భంగం కలిగించేలా లేదా పోలీసులపై తిరగబడేలా ప్రవర్తించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. సీసీ టీ ఎన్ఎస్‌లో అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రతి పోలీసు సిబ్బంది విధుల్లో హెల్మెట్ ధరించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని, పరేడ్, లాఠీ డ్రిల్‌ను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. పోలీస్ స్టే షన్ ఆవరణలో మొక్కను నాటి పచ్చదన పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించా రు. రాష్ట్రంలో ఆదిలాబాద్ జిల్లా పోలీసుల పనితీరు ప్రశం సనీయంగా ఉందని, దీనికి ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది సమిష్టి కృషే కారణమని జిల్లా ఎస్పీ అభినందించారు. ప్రజల కోసం అహర్నిశలు సేవలందిం చే పోలీసు వ్యవస్థ ప్రతిష్టను మరింత పెంచే విధంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని సూచించారు. కోర్టులలో నేరస్తులకు శిక్షలు పడినప్పుడు సమాజంలో పోలీసు వ్య వస్థకు ఉన్న కీర్తి ప్రతిష్టలు పెరిగే విధంగా ఉంటాయని, నిందితులకు కోర్టులనంద శిక్షలు పడే విధంగా దర్యాప్తు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, జై నథ్ సీఐ జి. శ్రావణ్, బేలా ఎస్సై మధు కృష్ణ, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐ టి డి ఏ గిరిజన ప్రాంతాలకు 2వెల ఇండ్ల మంజూరికి

**మంత్రి సీతక్క**

**కలిసి సంబంధిత మంత్రి శ్రీనివాసరెడ్డికి వినతించిన**

**ఎమ్మెల్యే బొజ్జు పటేల్**



**ఖానాపూర్ జూలై 1(ప్రజా జ్యోతి)** ఖానాపూర్ గిరిజన నియోజకవర్గంలోని ఐటిడిఏ పరివాహక ప్రాంతంలో గిరిజనులకు అదనంగా మరో 2 వేల ఇండ్లు మంజూరు చేయాలంటూ మంత్రి సీతక్కతో కలిసి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఖానాపూర్ శాసనసభ్యులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రాంతంలో అనేక గిరిజన ఆదివాసి కుటుంబం సొంత ఇల్లు లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని మంత్రికి వివరించారు ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఇందిరమ్మ జిల్లా నిర్మాణంలో భాగంగా ఈ ప్రాంత గిరిజన ఆదివాసులకు మేలు వేసే విధంగా మంజూరు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పలువురు పాల్గొన్నారు

## పంచాయతీ రాజ్ శాఖ ద్వారా హ్యామ్ రోడ్లు మంజూరి పట్ల మంత్రి

**సీతక్కకి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ జూలై 1 (ప్రజా జ్యోతి,)**ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్,ఇంద్రవెల్లి,కడెం,పెంబి,జన్నారం మండలాల్లో పంచాయతీ రాజ్ శాఖ హ్యామ్ ద్వారా బీటీ రోడ్లు మంజూరు చేసినందుకు పంచాయతీ రాజ్ శాఖ మంత్రిసీతక్కని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలుతెలిపిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అలాగే పెంబి, అల్లంపల్లి నుండి ఇస్లాంపూర్ వరకు కలెక్టర్ తో పర్యటించి గుర్తించిన సమస్యలను పరిష్కరించాలని మంత్రి కి వినతి పత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం పని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తెలిపారు

# అంగన్‌వాడీ టీచర్‌ను వేధించి డబ్బులు డిమాండ్

ప్రభుత్వ ఉపాధ్యాయుడు అరెస్ట్
ఆర్టీఐ పేరుతో బెదిరించి రూ. 50 వేలు డిమాండ్
బోథ్ సిఐ డి గురుస్వామి

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 1 (ప్రజా జ్యోతి)**అంగన్వాడీ టీచర్ ను వేధించి డబ్బులు డిమాండ్ చేసిన ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ రాజు ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు బోథ్ సి ఐ డి గురుస్వామి తెలిపారు.అరెస్టు చేసిన నిందితుడు రాథోడ్ రాజు, ప్రభుత్వ ఉపా ధ్యాయుడు, ఘన్పూర్ గ్రామం, సొనాల మండలం అని ఆయన పేర్కొన్నారు. జన్నారం మండలంలో విధులు ని ర్వర్తిస్తున్న సొనాల మండలం ఘన్పూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రా థోడ్ రాజు, అదే గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ రాథోడ్ విమలను గత కొంత కాలంగా ఉద్యోగ పరంగా వే ధింపులకు గురి చేస్తూ, ఆర్టీఐ చట్టం ద్వారా ఆమె వ్యక్తిగత, ఉద్యోగ వివరాలు సేకరించి ఉ ద్యోగం పోయేలా చేస్తానని బె దిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అలా చేయకుండా ఉండాలంటే రూ.50,000 నగదు ఇవ్వాలని డిమాండ్ చేసి నట్లు బాధితురాలు తెలిపింది. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయగా, ఆమె కుమారుడు శ్రీనివాస్ బోథ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.




ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితు డు రాథోడ్ రాజును అరెస్ట్ చే సి న్యాయస్థానం ఎదుట హాజ రుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు బోథ్ సీఐ డి. గురుస్వామి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు త మ అధికారాన్ని లేదా చట్టాలను దుర్వినియోగం చేసి ప్రజ లను బెదిరించడం, డబ్బులు డిమాండ్ చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప రంగా కఠిన చర్యలు తప్పవని సీఐ డి. గురుస్వామి హెచ్చ రించారు. బాధితులు ఎవరైె నా ఇతని ద్వారా మోసపోయి ఉంటే జిల్లా పోలీసు యంత్రాం గానే సంప్రదించవచ్చని తెలి పారు.

# నకిలీ ఆయుర్వేద వైద్యం పేరు తో మోసాలకు పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠా ప్రధాన నిందితుడు అరెస్ట్

-- రిమాండ్
ఏడాది కాలంగా పరారీలో ఉన్న ప్రధాన నిందితుడిని అరెస్టు చేసిన ఆదిలాబాద్ వన్‌టౌన్ పోలీసులు
చిన్నారులు, మహిళలు, వృ ద్ధులు, అనారోగ్య బాధితుల నే లక్ష్యంగా చేసుకొని లక్షల రూపాయలు కాజేసిన ముఠా
ఆస్పత్రుల వద్ద అనారోగ్యులే టార్గెట్ గా ముఠా కార్యకలా పాలు జిల్లావ్యాప్తంగా ఇతనిపై 8 కే సులు నమోదు

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 1 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలో ఆస్ప త్రిలో వస్తున్న అనారోగ్యాలనే టార్గెట్ చేస్తూ, నకిలీ ఆయు ర్వేద వైద్యం పేరుతో అమా యక ప్రజలను మోసం చేస్తు న్న అంతర్రాష్ట్ర ముఠాకు చెం దిన ప్రధాన నిందితుడు పవన్ కుమార్ ఏ కుమార్ ఏ బాబా ఏ గుల్బర్గా కుమార్ (28) o/శీ కుషా, స్వస్థలం గుల్బర్గా, క ర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్య క్తిని ఆదిలాబాద్ వన్‌టౌన్ పో లీసులు అరెస్టు చేసి న్యాయ స్థానంలో హాజరుపరచగా న్యాయస్థానం జ్యుడీషి యల్ రిమాండ్ విధించినట్లు ఆది లాబాద్ వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీల్ కుమార్ తెలిపా రు.గత ఏడాది ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా నకిలీ ఆయు ర్వేద చికిత్స పేరుతో ప్రజలను మోసం చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాపై నమోదైన కేసుల్లో ఈ నిందితుడు ప్రధాన పాత్ర పోషించినట్లు విచారణలో తేలిందన్నారు. ముఠా సభ్యులను గత సంవత్సరం 8 మందిని అరెస్టు చేయడం జరిగిందని మిగిలిన ప్రధా న నిందితుడు ఈరోజు పట్టుబడడంతో రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ ముఠా సభ్యులు ఆదిలాబాద్, నిర్మల్, సిద్దిపేట, సూర్యపేట, ఖమ్మం జిల్లాలలో నేరాలకు పాల్పడి పలు కేసులలో నిందితులుగా ఉన్నట్లు తెలిపారు. ఈ ముఠా సభ్యులు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, షాపింగ్ కాంప్లెక్స్‌ల వద్ద అనా రోగ్యం తో వచ్చిన చిన్నారులు, మ హిళలు, వృద్ధులను గుర్తించి, తమకు కూడా ఇలాంటి సమ స్య ఉండేదని, ఆయుర్వేద మందులతో నయం అయ్యిందని నమ్మించి వారి ఫోన్ నం బర్లు సేకరించేవారని తెలిపారు.అనంతరం ప్రధాన నింది తుడు బాధితులకు ఫోన్ చేసి తాను ఆయుర్వేద వైద్యుడి న ని పరిచయం చేసుకొని, ఇం టికి తన మనుషులను పంపించి కొబ్బరి, బాదం, తులసి ఆకులు, పసుపు, యాలకులతో మిశ్రమం తయారు చేయించి, మరికొన్ని ప్రత్యేక ఆయు ర్వేద మందులు అవసరమని చెప్పితమ దుకాణానికి తీసు కెళ్లి నకిలీ మూలికలను గ్రాముకు వేల రూపాయల చొ ప్పున విక్ర యించి లక్షల రూపాయలు వసూలు చేసి మో సాలకు పాల్పడినట్లు తెలిపారు.ఈ కేసులో బాధితుడు తన శారీరక వైకల్యంతో బాధప డుతున్న కుమారుైకు వైద్యం పే రుతో రూ.75,500 ఆన్‌లైన్ ద్వారా చెల్లించినట్లు ఫిర్యాదు చేయగా, దర్యాప్తు చేపట్టిన పోలీసులు ముఠా సభ్యుల ప్ర మేయాన్ని గుర్తించి గతంలో పలువురిని అరెస్టు చేశారు.






పరారీలో ఉన్న ప్రధాన నింది తుడు పవన్ కుమార్‌ను తా జాగా గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.ఈ కేసు ఆదిలాబాద్ వన్‌టౌన్ పో లీస్ స్టేషన్‌లో క్రైంనం. 461/ 2025, బీఎన్ఎస్ సెక్ష న్లు 318 (4), 316(5), 61(2) కింద న మోదు చేయబడిందని, నింది తుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాం డ్ విధించబడినట్లు ఇన్ స్పెక్టర్ బి. సునీల్ కుమార్ వెల్లడించారు. ప్రజలు అనారో గ్య సమస్యల విషయంలో అ పరిచితులు చెప్పే మాటలను, మూఢనమ్మకాలను నమ్మకుండా గుర్తింపు పొందిన ప్రభుత్వ లేదా ప్రైవేట్ వైద్యులను మా త్రమే సంప్రదించాలని, నకిలీ వైద్యం పేరుతో డబ్బులు డి మాండ్ చేసే వ్యక్తులపై వెంట నే సమీప పోలీస్ స్టేషన్‌కు స మాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

## నాణ్యమైన భోజనం అందించాలన్న కలెక్టర్

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో భోజనం చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




**ఖానాపూర్ జూలై 1( ప్రజా జ్యోతి )**నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహారం రుచికరంగా, నాణ్యతతో ఉందని నిర్వాహకులు, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ప్రజలు, అధికారులు, ఉద్యోగులకు ప్రతిరోజూ పరిశుభ్రమైన వాతావరణంలో, నాణ్యమైన, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. క్యాంటీన్‌లో పరిశుభ్రత ప్రమాణాలను నిరంతరం పాటిస్తూ, సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని ఆదేశించారు.భోజనం అనంతరం కలెక్టర్ యూపీఐ ( యూపీఐ ) ద్వారా భోజనానికి సంబంధించిన చెల్లింపును స్వయంగా చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో భోజనం చేశారు.

## నకిలీ విత్తనాల మాయాజాలం!

## మొలకెత్తని తేజస్విని సోయా విత్తనాలు

--పొలాలను పరిశీలిస్తామని వ్యవసాయ అధికారుల హామీ



**నేరడిగొండ జూలై 01( ప్రజాజ్యోతి):** ఈసారైనా పంట బాగా పండి, తమ కష్టాలు గట్టెక్కుతాయని ఎన్నో ఆశలతో తేజస్విని కంపెనీ సోయా విత్తనాలను కొనుగోలు చేసిన రైతులకు నిరాశే మిగిలింది. మండలంలోని కుమారి గ్రామానికి చెందిన రైతులు ఆకుల రాజశేఖర్, ఆడేపు రవి, రామనవేణి శ్రీనివాస్, బద్దం రమణారెడ్డిలు నమ్మకమైన దిగుబడి వస్తుందనే ఆశతో తేజస్విని సోయా కంపెనీ విత్తనాలను ఏరికోరి తెచ్చుకున్నారు. ఒరిజినల్ బిల్లులతో సహా విత్తనాలను కొనుగోలు చేసిన వీరు, ఇటీవల వర్షాలు కురవడంతో సరైనసమయంలోనే తమ పొలాల్లో విత్తారు.

**వారం దాటినా మొలకెత్తని విత్తనాలు..**

సమయానికి తగినట్టుగా వర్షాలు కురిసినప్పటికీ, విత్తనాలు నాటి వారం రోజులు గడుస్తున్నా ఒక్క విత్తనం కూడా మొలకెత్తకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాసిరకం విత్తనాలు కావడం వల్లే మొలకలు రాలేదని, తాము ఘోరంగా మోసపోయామని రైతులు వాపోతున్నారు.

**అధికారులను ఆశ్రయించిన బాధితులు..**

బుధవారం నాడు బాధితులైన రైతులు స్థానిక ఏఈఓ , ఏఓ ( వ్యవసాయ అధికారులను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని విన్నవించారు. తాము తెచ్చిన ఒరిజినల్ బిల్లులను అధికారులకు చూపించి, తమను ఆదుకోవాలని కోరారు. రైతుల ఫిర్యాదుపై వ్యవసాయ అధికారులు సానుకూలంగా స్పందించారు. గురువారం రోజున స్వయంగా పంట పొలాలను పరిశీలించి, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపడతామని హామీ ఇచ్చారు. కంపెనీపై తగిన చర్యలు తీసుకుని రైతులకు పూర్తి న్యాయం జరిగేలా చూస్తామని అధికారులు భరోసా ఇచ్చినట్లు రైతులు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి,ఉప ము ఖ్యమంత్రి బట్టి విక్రమార్క చిత్ర పటాలకు పాలాభిషేకం



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 1 (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లా బేల మం డలంలోని సాంగిడి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ము ఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్రపటాలకు యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో రై తులతో కలిసి బుధవారం పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా సామ రూపేష్ రెడ్డి మాట్లాడుతూ రైతుబంధు విషయంలో గత కొన్ని రోజులుగా లేనిపోని ఆరోపణలు చేస్తూ బిజెపి టిఆర్ఎస్ నా యకులు రైతులను తప్పు దోవ పట్టిస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రైతులకు మద్దతుగా ఉన్నార ని నిరూపిస్తూ మరోసారి రైతుల ఖాతాలు రైతుబంధు నిధు లను జమ చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వాన్ని కొనసాగిస్తూ అన్ని వర్గాల ప్రజలకు నిరు ద్యోగులకు ఉద్యోగులకు రైతులకు అన్ని విధాలుగా అండ గా ఉంటున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా అన్నం పెట్టే అన్నదాతలకు తాను ఎప్పుడు అండగా ఉంటారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని నిరూపిస్తున్నారని తెలియజేశారు. ఇప్పటి కైనా బిజెపి,టిఆర్ఎస్ నాయకులు రైతుబంధు విష యంలోనే కాకుండా వారికి సంబంధించిన ఏ విషయంలో నూ లేని పోని ఆరోపణలు చేసి రైతులను తప్పుదోవ పట్టించవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు వినోద్,సతీష్,మంచికంటి సాయి,ఉషన్న,సోషల్ మీడియా కోఆర్డినేటర్ మేకల జితేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ నర్సా రెడ్డి, ప్రకాష్ నవగరే,రవీందర్ పటేల్,సునీల్, సుధాకర్,కైపెల్లి నర్సింగ్,మారుతి,లాస్మన్న, తదితరులు ఉన్నారు.

## దేశాయ్ బీడీ కంపెనీ కోసం టిఆర్ఎస్ నాయకుల సంఘీభావం



**సోనాల, జులై 01 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండల కేంద్రం నుండి దేశాయి బీడీ కంపెనీ తరలించే నిర్ణయాన్ని వెంటనే నిలిపివేయాలని టిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆర్ సదానందం మరియు టిఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మార్చేటి దయాసాగర్, పార్టీ శ్రేణులు కొండమడుగు రమేష్, గణేష్, సీతారాం, ప్రశాంత్, భోజన్న లు కోరడం జరిగింది. గత 40 సంవత్సరాల నుండి దేశాయి బీడీ కంపెనీ కార్యాలయాన్ని ఇతర ప్రాంతానికి తరలించే ప్రయత్నాన్ని నిలిపివేయాలని, బీడీ కార్మికులు, స్థానిక ప్రజలు, కంపెనీలో పని చేస్తున్న బీడీ వర్కర్స్ రోడ్డున పడే అవకాశాలు న్నాయి కాబట్టి బీడీ కార్మికుల కొరకు కంపెనీలో పనిచేస్తున్న వర్కర్స్ కొరకు టిఆర్ఎస్ పార్టీ ఎంతవరకైనా పోరాడుతామని తెలియజేయడం జరిగింది.

## రెడ్ స్టార్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా గోగార్ల తిరుపతి



**ఆసిఫాబాద్, జూలై 1(ప్రజా జ్యోతి** సీపీఐ(ఎంఎల్) రెడ్ స్టార్ తెలంగాణ రాష్ట్ర కమిటీలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు ప్రాతి నిధ్యం లభించింది. జిల్లా కార్యదర్శి గోగార్ల తిరుపతి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. హైదరాబా ద్‌లోని విద్యానగర్ గోల్డెన్ జూబ్లీ కమ్యూనిటీ హాల్‌లో జూన్ 29, 30 తేదీల్లో నిర్వహించిన పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల్లో ఈ ఎన్నిక జరిగింది.ఈ సందర్భంగా ఆసిఫాబాద్‌లో నిర్వ హించిన సమావేశంలో గోగార్ల తిరుపతి మాట్లాడుతూ, దేశంలో కార్పొరేట్ ఆధిపత్యం, మతోన్మాద రాజకీయాలు, కుల వివక్షకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, దళితులు, ఆదివాసీలు, మహిళలు, యువతను సంఘటితం చేయాల్సిన అవసరాన్ని మహాసభలు నొక్కి చెప్పాయని తెలిపారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసి, వామపక్ష ప్రజాస్వామ్య శక్తుల ఐక్యత కోసం నిరంతరం కృషి చేయాలని మహాసభలు పిలుపునిచ్చాయని పేర్కొన్నారు.

## లక్ష్మణ చాంద ఎస్సై శ్రావణి బదిలీ

లక్ష్మణ చాంద ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శ్రావణి ఇటీవల ఎస్పీ కార్యాలయానికి మంగళవారం రోజున బదిలీపై వెళ్లారు. ఏఎస్ఐ శ్రీనివాస్ వర్మ ఇన్చార్జి ఎస్ఐగా బుధవారం రోజున బాధ్యతలు చేపట్టారు.

## ఓఆర్ఆర్ వద్ద పోలీసుల కాల్పులు

**హైదరాబాద్ :** హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో మంగళవారం కాల్పులు కలకలం రేపాయి. నల్గొండ జిల్లా కేంద్రంతో పాటు పలు ఇతర ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్న ఒక నిందితుడు హైదరాబాద్‌లో ఉన్నట్లు నల్గొండ సీసీఎస్ పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసుల బృందం అతడిని పట్టుకునేందుకు మంగళవారం హైదరాబాద్‌కు చేరుకుంది.ఆదిభట్ల పరిసరాల్లోని హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద నిందితుడిని పోలీసులు పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే, పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో నిందితుడు వారిపై ఎదురుదాడికి దిగాడు. ఈ క్రమంలోనే పోలీసులు ఆత్మరక్షణ కోసం అతడిపై కాల్పులు జరిపినట్లు సమాచారం. ఈ కాల్పుల్లో గాయపడిన నిందితుడిని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భూక్యా శ్రీకాంత్‌గా పోలీసులు గుర్తించారు. అనంతరం అతడిని చికిత్స నిమిత్తం వనస్థలిపురంలోని ఆసుపత్రికి తరలించారు.పోలీసులు జరిపిన ప్రాథమిక విచారణలో నిందితుడిపై నాలుగేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను హత్య చేసిన కేసులో ఇతడు ప్రధాన నిందితుడిగా ఉన్నట్లు సమాచారం. పదికి పైగా దొంగతనాల కేసులు ఉన్నట్లు తేలింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**పోలీసుల పై కత్తితో దాడికి యత్నం..**

**ఆత్మరక్షణ కోసం పోలీసుల కాల్పులు**

సోమవారం రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో శ్రీకాంత్ ఆఖ 39 ఎః 6640 నంబర్ గల డీసీఎం ఐషర్ వాహనంలో ఇబ్రహీంపట్నం నుంచి బొంగులూరు వైపు ఫస్ట్ సర్వీస్ రింగ్ రోడ్ మీదుగా వెళ్తున్నాడు. వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సీసీఎస్ నల్గొండ పోలీసులు అనుమానంతో వాహనాన్ని ఆపి చెక్ చేయబోతే.. నిందితుడు తన వద్ద ఉన్న కత్తితో పోలీసులపై దాడికి ప్రయత్నించాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరపగా, రెండు బుల్లెట్లు నిందితుడి కాళ్లకు తగిలాయని పోలీసులు తెలిపారు.గాయపడిన శ్రీకాంత్ ను వెంటనే 108 అంబులెన్స్‌లో వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అతడి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## గాంధీ ఆసుపత్రిలో డాక్టర్స్ డే

**సికింద్రాబాద్ :** డాక్టర్స్ డే సందర్భంగా సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ లో సూపరింటెండెంట్ డా. వాణితో పాటు హెచ్ ఓ డీ లు, సీనియర్ వైద్యులను మాజీ కార్పొరేటర్ ఏల్చూరి సావిత్రి మహేష్ ఆధ్వర్యంలో స్థానిక నేతలు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వారు రోగులకు అందిస్తున్న సేవలను గురించి కొనియాడారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ వాణి మాట్లాడుతూ ఈ సన్మానాలు, సత్కారాలు వైద్యుల సేవలకు గుర్తింపే కాకుండా మరింత ఉత్సాహంగా పనిచేయడానికి పునరుత్తేజాన్ని ఇస్తాయని, మా బాధ్యతను మరింత పెంచుతాయని తెలిపారు. గాంధీ ఆసుపత్రి ప్రతిష్టను మరింత పెంచడానికి అన్ని విభాగాల వైద్యులు, నర్సింగ్ అధికారులు, సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది అందరం కలసి సమిష్టిగా కృషి చేస్తామని వెల్లడించారు. వైద్యులందరికి వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

**కమాన్ పూర్ :** కమాన్ పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ పి విజయకుమార్ చే కేక్ కట్ చేయించి స్వీట్ తినిపించి సన్మానించడం జరిగినది . ఈ సందర్భంగా పలువురికి పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ ,కోశాధికారి డాక్టర్ విజయకుమార్, లైన్స్ క్లబ్ క్లబ్ డైరెక్టర్ కోలేటి మారుతి , సీనియర్ జర్నలిస్టు లయన్ జబ్బార్ ఖాన్ , బొజ్జ రాజసాగర్ ముకుంద రాజన్న చోడవరపు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర విమర్శలు

**హైదరాబాద్ :** యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్ట్ బోర్డు నూతన కార్యవర్గ ఏర్పాటుకు సంబంధించి తనకు కనీస సమాచారం కూడా ఇవ్వలేదని సొంత కాంగ్రెస్ ప్రభుత్వంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆవేదన, అసంతృప్తి వ్యక్తం చేశారు. మునుగోడు నియోజకవర్గం యాదాద్రి జిల్లాలోనే ఉన్నప్పటికీ తనకు సమాచారం ఇవ్వలేదని విమర్శించారు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం దారుణమన్నారు.ఇదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన నేరుగా విమర్శలు గుప్పించారు. రేవంత్‌కు షోఆఫ్ ఎక్కువయ్యాయని ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీనియర్ ఎమ్మెల్యేనైన తనను సంప్రదించి ఉంటే తన నియోజకవర్గం నుంచి ఒక సభ్యుడినైనా బోర్డులో చేర్పించుకునేవాడినని, కనీస ఇంగితజ్ఞానం లేకుండా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వ ఏకపక్ష పోకడలు నచ్చకనే నల్గొండలో జరిగిన ముఖ్యమంత్రి సభకు తాను వెళ్లలేదని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటున్నా తమకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు. అసలు కాంగ్రెస్‌లో ఒరిజినల్ కాంగ్రెసోళ్లు ఎక్కడున్నారని, ఎక్కడెక్కడి నుంచో కొత్తవాళ్లు వచ్చి అంతా వాళ్లే నడుపుతున్నారని దుయ్యబట్టారు. సీనియర్లను ఎలా గౌరవించాలో కూడా తెలియడం లేదని, నాడు తెలంగాణ కోసం కొట్లాడిన ఒరిజినల్ లీడర్లు రోజురోజుకీ కనుమరుగవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## రేవంత్, భట్టి తలో మాట చెబుతున్నారు

**హైదరాబాద్ :** శిల్పకళావేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పచ్చి అబద్ధాలు చెప్పారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికే రేవంత్ రెడ్డి రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. రైతు భరోసా పేరుతో కేవలం పబ్లిసిటీ స్టంట్లు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో అన్నదాతల అసలు సమస్యలను ఈ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. ఒకే సభలో పక్కపక్కనే కూర్చున్న రేవంత్, భట్టి విక్రమార్క వేర్వేరు లెక్కలు చెప్పారని హరీశ్ ఎద్దేవా చేశారు. రైతుల కోసం రూ. 1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని భట్టి